ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
# ప్రభాత వార్త
సోమవారం 28, సెప్టెంబర్ 2026 | 16 పేజీలు



## నిశ్శబ్దంగా.. "కాకతీయుల కోటగుట్ట"..!!

బేతాళపాడు ఎత్తైన గుట్టపై చరిత్ర ఆనవాళ్లు

కాకతీయుల కాలం నాటి నిర్మాణాలపై ఆసక్తి

పరిశోధిస్తే వెలుగులోకి రానున్న చారిత్రక సంపద

పురావస్తు శాఖ దృష్టికి నోచుకోని "కోటగుట్ట"

జూలూరుపాడు, ప్రభాతవార్త

సీఎస్‌లో...



# గోదావరిలో మోగిన.. ప్రమాద ఘంటికలు

భద్రాద్రికి వరద ముప్పు

గోదావరి ఉగ్రరూపం

అప్రమత్తమైన యంత్రాంగం

ఎగువ వరద.. దిగువన ఉత్కంఠ

రైతుల గుండెల్లో వరద గుబులు

పంట పొలాలపై వరద నీడ

నెమ్మదించిన వరద ఉధృతి

అర్ధరాత్రి తర్వాత ఊరట!

**భద్రాచలం, ప్రభాతవార్త :** గోదావరి మరోసారి ప్రమాద ఘంటికలు మోగించింది. ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి భారీగా వరదనీరు తరలివస్తుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం వేగంగా పెరిగింది. ఆదివారం ఉదయం 5 గంటలకు 39.20 అడుగులుగా ఉన్న నీటిమట్టం సాయంత్రం 5 గంటలకు 43.10 అడుగులకు చేరి 9.4 0 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. దీంతో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తమయ్యారు. శనివారం సాయంత్రం ఇంద్రావతి, సమ్మక్క సాగర్ నుంచి సుమారు 7.29 లక్షల క్యూసెక్కుల వరదనీటిని దిగువకు విడుదల చేయడం భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి పెరగడానికి ప్రధాన కారణంగా అధికారులు చెబుతున్నారు. సీఎస్‌లో...



16వ పేజీలో...

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

రూ..7.90 కోట్లతో పర్యాటక వసతుల పనులకు శంకుస్థాపనలు

మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు

ప్రజా ప్రతినిధులు అభివృద్ధి పనులను పర్యవేక్షించాలి

**చింతకాని, ప్రభాతవార్త సెప్టెంబర్ 27**

గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని... పర్యాటక వసతుల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాలకు కొత్త శోభ తీసుకురావడంతో పాటు స్థానికంగా ఉపాధి, ఆర్థిక అవకాశాలు పెరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌లతో కలిసి డిప్యూటీ సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.. మండల కేంద్రంలోని నల్ల చెరువు వద్ద రూ.7 కోట్ల 90 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పర్యాటక వసతుల

# సాక్షం నిధుల ఖర్చుపై 'సందేహాల' నీడ

అంగన్వాడీల అభివృద్ధి పేరుతో రూ.1.96 కోట్లకు లెక్కలెక్క?

రూ.22.75 లక్షల పెయింటింగ్ పనులకు టెండర్ ఏది?

ఎంపిక నుంచి బిల్లుల వరకు.. పారదర్శకతపై ప్రశ్నలు

పారదర్శకంగానే టెండర్ పిలిచాం : స్వర్ణలత

**కొత్తగూడెం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:**

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం విడుదల చేసిన సాక్షం నిధుల వినియోగం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. జిల్లాలో 2022-23లో ఎంపికైన 350 అంగన్వాడీ కేంద్రాలకు కేటాయించిన నిధుల్లో కొంత మొత్తం వినియోగించిన తీరుపై అంగన్వాడీ సిబ్బంది, సంబంధిత వర్గాల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా స్టీల్ వాటర్ ఫిల్టర్ల




16వ పేజీలో...

# మున్సిపాలిటీలో.. 'హరివాసుని' అక్రమాలు

ముడుపు కట్టండి.. మ్యుటేషన్ ముట్టడా..?

అసెస్మెంట్ నెంబర్లకు 'మొక్కు' చెల్లించాల్సిందేనంటూ ఆరోపణలు

సీఎస్‌లో...

# హాజరు ఇక్కడ.... విధులు ఎక్కడ..?

**పంచాయతీలో గాడితప్పుతున్న పాలనా..?**

**ఏజెన్సీ పంచాయితీల్లో కార్యదర్శుల నిర్లక్ష్యం ప్రజలు అవస్థలు**

**కుంటుపడుతున్న పారిశుధ్య పనులు..**

**కార్యదర్శుల సమయపాలనపై ప్రజలు విమర్శలు...**

**మారుమూల పంచాయతీల్లో ఉన్నత అధికారుల పర్యవేక్షణ కరువు...**




**ములకలపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:** ములకలపల్లి మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం. మండల పరిధిలో 20 గ్రామ పంచాయతీలు ఉండగా.. పలు పంచాయతీలు మండల కేంద్రానికి 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్నాయి. ఆయా పంచాయతీల్లో పనిచేస్తున్న కార్యదర్శుల హాజరు, సమయపాలన, విధుల నిర్వహణపై స్థానికంగా ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సుదూర ప్రాంతాల నుంచి విధులకు రాకపోకలు సాగిస్తున్న కొందరు కార్యదర్శులు నిర్ణీత సమయానికి పంచాయతీ కార్యాలయాల్లో అందుబాటులో ఉండటం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ప్రజలకు అవసరమైన ధ్రువపత్రాలు, ఇతర పంచాయతీ సేవల కోసం కార్యాలయాలకు వచ్చినప్పుడు అధికారులు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు.

**ప్రజలకు అందుబాటులో లేని అధికారులు..**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, చేయూత తదితర పథకాలకు అవసరమైన ధ్రువపత్రాలు, సంతకాల కోసం దరఖాస్తుదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి నెలకొందని స్థానికులు పేర్కొంటున్నారు. జనన, మరణ ధ్రువీకరణ పత్రాల కోసం కూడా ప్రజలు రోజుల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందని ఆరోపిస్తున్నారు.

ముఖ్యంగా మరణ ధ్రువీకరణ పత్రాల కోసం అవసరమైన పత్రాలతో కార్యాలయానికి వచ్చినా కార్యదర్శి అందుబాటులో లేకపోవడంతో దరఖాస్తుదారులు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. చివరకు కార్యదర్శి అందుబాటులో లేరనే కారణంతో 'నాన్ అవైలబిలిటీ' ధ్రువీకరణ పత్రం పొందాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని పేర్కొంటున్నారు. ఒక ధ్రువీకరణ పత్రం కోసం ప్రజలు ఇంతగా కార్యాలయాల చుట్టూ తిరగాల్సి రావడం పరిస్థితికి అద్దం పడుతోందని అంటున్నారు.

**హాజరు వేసి వెళ్లిపోతున్నారా?**

కొన్ని పంచాయతీల్లో కార్యదర్శులు కార్యాలయానికి వచ్చి హాజరు నమోదు చేసిన అనంతరం ఇతర పనుల పేరుతో మండల కేంద్రానికి వెళ్లిపోతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కార్యదర్శులు అందుబాటులో లేని సమయంలో పంచాయతీ కార్యకలాపాలను ఇతర సిబ్బంది నిర్వహిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. కార్యదర్శుల హాజరుకు సంబంధించిన ఫొటోలను సిబ్బందే అప్లోడ్ చేస్తున్నారనే ఆరోపణలు కూడా వస్తున్నాయి. అయితే వీటిపై సంబంధిత అధికారులు విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాల్సి ఉంది.

**కుంటుపడుతున్న పారిశుధ్య పనులు**

పంచాయతీ కార్యదర్శుల బాధ్యతలు కేవలం హాజరు నమోదుకే పరిమితం కావు. గ్రామాల్లో పారిశుధ్య పరిస్థితులను పరిశీలించడం, పారిశుధ్య సిబ్బంది హాజరును పర్యవేక్షించడం, వారికి పనులు కేటాయించడం, వీధులు, డ్రైనేజీలు, బహిరంగ ప్రదేశాల పరిశుభ్రతను పర్యవేక్షించడం వంటి బాధ్యతలు ఉంటాయి.

మురుగు కాలువల్లో పూడిక తొలగింపు, చెత్త సేకరణ-తరలింపు, దోమల నియంత్రణ చర్యలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, కమ్యూనిటీ హాళ్ల తదితర ప్రజా ప్రదేశాల పారిశుధ్యాన్ని కూడా పర్యవేక్షించాల్సి ఉంటుంది. కార్యదర్శులు గ్రామాల్లో అందుబాటులో లేకపోతే ఈ పనుల పర్యవేక్షణపై ప్రభావం పడే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.

**మారుమూల పంచాయతీలపై ప్రత్యేక దృష్టి అవసరం**

మండల కేంద్రానికి సమీపంలోని పంచాయతీల్లో అధికారులు తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నప్పటికీ.. 20 నుంచి 30 కిలోమీటర్ల దూరంలోని మారుమూల పంచాయతీలపై అదే స్థాయిలో పర్యవేక్షణ లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

గిరిజన కుటుంబాలు అధికంగా నివసించే మారుమూల పంచాయతీల్లో ప్రభుత్వ సేవలు సకాలంలో అందాలంటే కార్యదర్శుల హాజరు, సమయపాలన, గ్రామాల్లో అందుబాటు, రికార్డుల నిర్వహణ, పారిశుధ్య పనుల అమలు తదితర అంశాలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని స్థానికులు కోరుతున్నారు.మారుమూల పంచాయతీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వాస్తవ పరిస్థితులను పరిశీలించాలని.. విధుల్లో నిర్లక్ష్యం ఉన్నట్లు తేలితే నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.




## నేటి నుండి మూడు రోజులపాటు ప్రభుత్వ బ్యాంక్ ఉద్యోగుల నిరవధిక సమ్మె

**సమ్మె ప్రభావం సామాన్య ప్రజలు, వ్యాపారస్తుల పై అధికంగా ఉండే అవకాశం**

ప్రభాతవార్త గాంధీ చౌక్ సెప్టెంబర్ 27

నేటి నుండి సెప్టెంబర్ 28, 29, 30 తేదీల్లో మూడు రోజులపాటు దేశవ్యాప్తంగా ప్రభుత్వ రంగ బ్యాంకు ఉద్యోగులు, యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్ (యూ ఎఫ్ బి యు) నిరవధిక బందుకు పిలుపునిచ్చాయి.బ్యాంకు ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు అయిన వారానికి ఐదు రోజుల బ్యాంకింగ్ పని దినాలు అమలు చేయడం, రెండవది పెర్ఫార్మెన్స్ లింక్ ఇన్సెంటివ్ (పి ఎల్ ఐ) ఉన్నాయి. సమ్మె ప్రభావం వల్ల సామాన్య ప్రజలకు, వ్యాపారస్తుల పై అధికంగా ఉండే అవకాశం ఉంది. ఈ డిమాండ్ లకు ప్రభుత్వం అంగీకరించకుంటే అక్టోబర్ 26 నుంచి నిరవధిక సమ్మెకు పిలుపునిస్తామని యు ఎఫ్ బి యు హెచ్చరించింది.

## అగ్రహారం కాలనీలో మత్తు పదార్థాల కలకలం

ఖమ్మం క్రైమ్ ప్రభాతవార్త



ఖమ్మం నగరం శివారు ప్రాంతం 16వ డివిజన్ అగ్రహారం కాలనీలో ఆదివారం మత్తుపదార్థాల కలకలం రేగింది. స్థానికంగా నివాసం ఉండే బాలుడికి కొందరు యువకులు మత్తు అలవాటు చేశారని సదరు మైనర్ బాలుడి తల్లి ఆరోపణలు చేస్తూ.. ఆందోళనకు దిగిన ఘటన స్థానికంగా కలకలం సృష్టించింది. గత కొంతకాలంగా స్థానిక అగ్రహారం కాలనీ డబల్ బెడ్ రూమ్స్ ప్రాంతంలో కొందరు యువకులు విచ్చలవిడిగా గంజాయి సేవిస్తూ కొన్ని అడ్డాలు ఏర్పరచుకొని గంజాయి సేవిస్తున్నట్లు తెలుస్తోంది. స్థానికంగా ఉండే కొందరు మైనర్ యువకులు, మరి కొంతమంది వ్యక్తులు ఇతర ప్రాంతాల నుంచి గంజాయి ఇతర మత్తును కలిగించే పదార్థాలను ఇక్కడికి తీసుకువచ్చి స్థానికంగా ఉన్న కొందరు మైనర్లకు వీటిని అలవాటు చేస్తున్నట్లు చర్చ సాగుతోంది. అర్ధరాత్రి దాటిన స్థానికంగా రోడ్లు ఇతర అడ్డా లను వేదికగా చేసుకొని మద్యం, గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విచ్చలవిడిగా సేవిస్తూ ఘర్షణల కు దిగుతూ స్థానికులను భయభ్రాంతులకు గురి చేస్తున్న ఘటనలు వెలుగులోకి వస్తున్నాయి.ఆదివారం సాయంత్రం స్థానికంగా ఓ మైనర్ మత్తులో జోగుతుండడంతో గుర్తించిన అతని తల్లి ఇది ఎక్కడి నుంచి వచ్చిందంటూ నిలదీయడంతో స్థానికంగా నివాసం ఉంటున్న ఇద్దరు యువకులు అతడికి మత్తు అలవాటు చేసినట్లు గుర్తించి వారి ఇంటికి వచ్చి ఆందోళనకు దిగింది దీంతో విషయం తెలుసుకున్న ఖమ్మం అర్బన్ పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. ఏది ఏమైనా నిరంతర పెట్రోలింగ్ లేకపోవడంతో స్థానికంగా అసాంఘిక కార్యక్రమాలు, పేకాట, బెల్ట్ షాపుల్లో విచ్చలవిడి మద్యం అమ్మకాలు ఘర్షణలు చోటు చేసుకుంటున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు.

## విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెంచటం ఎంతో అవసరం

**శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య**

**అట్టహాసంగా శ్రీ చైతన్య కళాశాల సాంస్కృతిక ఉత్సవం**





**ఖమ్మం విద్యా విభాగం సెప్టెంబర్ 27, ప్రభాతవార్త**

కేవలం 135 మంది విద్యార్థులతో ఒకేఒక్క క్యాంపస్ తో ప్రారంభమైన శ్రీ చైతన్య జూనియర్ కళాశాల నేడు శాఖోపశాఖలుగా విస్తరించిందని, పోటీ పరీక్షలలో ఎదురయ్యే ఒత్తిడిని తొలగించి విద్యార్థులలో మానసిక ఉత్సాహంతో పాటు ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుటకే ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని శ్రీ చైతన్య విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ డైరెక్టర్ శ్రీవిద్య అన్నారు.శ్రీ చైతన్య జూనియర్ కళాశాల సాంస్కృతిక ఉత్సవాలలో భాగంగా ఆదివారం శ్రీచైతన్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ ప్రాంగణంలో వేడుకగా ప్రారంభమైంది. ముఖ్య అతిధిగా విచ్చేసిన విద్యా సంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , విశిష్ట అతిధిగా శ్రీచైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య , ఈ కార్యక్రమంలో ప్రఖ్యాత వ్యక్తిత్వ వికాస నిపుణులు, మనోవిశ్లేషకులు శ్రీధర్ వీరమల్ల, మరో అతిధి చావ సత్యనారాయణ ప్రసాద్ , యస్.సి.ఐ.టి. డీన్ డాక్టర్ సుదర్శన్ పాల్గొని ప్రసంగించారు. శ్రీ చైతన్య విద్యాసంస్థలలో విద్యనభ్యసించిన ఎందరో విద్యార్థులు నేడు రాష్ట్ర, దేశ, విదేశాలలో వివిధ స్థాయిలలో ఉన్నతంగా స్థిరపడ్డారన్నారు. ఎవరికి వారే ఒక విలక్షణమైన వ్యక్తి అని, ఇతరుల కంటే తాము ఏ విషయములోను ఏ మాత్రం తీసిపోమని భావిస్తూ తమను ఇతరులతో పోల్చుకోకపోవడం వల్ల తమపై తమకు నమ్మకాన్ని కల్పించుకోవచ్చు అని సూచించారు.విద్యార్థులు తమ పట్ల తమ తల్లిదండ్రులకు ఉన్న ఆశలను ఆశయాలను వాటిని సాధించినప్పుడు వారికి కలిగే ఆనందాన్ని నిరంతరం దృష్టిలో ఉంచుకుంటే లక్ష్యాలను సులభంగా ఛేదించగలరని అన్నారు. అదే సమయంలో తమ పిల్లల శక్తి సామర్థ్యాలకు అతీతమైన లక్ష్యాలను వారిపై రుద్దకూడదన్నారు. ఎటువంటి పరీక్షలలోనైన విజయాలను సాధించాలంటే చదవడం, మననం చేసుకోవడం, విశ్లేషించుకోవడం వ్రాయడం లాంటివి నిరంతర సాధనగా చేయాలని చెప్పారు. క్రమశిక్షణ ప్రణాళిక బద్ధమైన దినచర్య ద్వారా ఎటువంటి పనినైన సులభంగా విజయవంతంగా పూర్తిచేయవచ్చన్నారు.ఈ కార్యక్రమంలో చావ సత్యనారాయణ ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్స్ డాక్టర్. బి. సాయిగీతిక, డాక్టర్ రావుతేజ్ డి.జి.యం. చేతన్ మాధుర్ ఎ.జి.యంలు సి.హెచ్. బ్రహ్మం ,జి. గోపాలకృష్ణ , జి. ప్రకాష్ , డీన్స్ వంశీ , డి. శ్రీనివాసరావు, కృష్ణ , కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక, అధ్యాపకేతర బృందం పాల్గొన్నారు.

# పామ్ ఆయిల్ రంగంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలి

**ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద అ ఖిలపక్షాన్ని తీసుకువెళ్లి ధర్నా నిర్వహించాలి**

**ప్రకటనలకు పరిమితం కాకుండా మంత్రి తుమ్మల బాధ్యత తీసుకోవాలి**

**తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ డిమాండ్**

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 27)

కేంద్ర ప్రభుత్వం పామాయిల్ దిగుమతిలో విదేశీ స్సుఖాన్ని 11 శాతానికి తగ్గించడాన్ని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిపిఎం పార్టీ నాయకుడు అన్నవరపు సత్యనారాయణ ఖండించారు రాష్ట్ర ప్రభుత్వం దీనిపై ప్రకటనలకు పరిమితమై చేతులు దులుపుకోకుండా ఢిల్లీలో జంతర్ మంతర్ వద్ద అఖిలపక్షాన్ని తీసుకువెళ్లి ధర్నా చేసి కేంద్ర ప్రభుత్వ కుట్రలను తిప్పి కొట్టాలని ఆయన డిమాండ్ చేశారు ఆదివారం దుమ్ముగూడెం మండలం ములకపాడు గ్రామంలోనున్న యలమంచి సీతారామయ్య భవన్ లో బోల్లి



సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పామాయిల్ రంగంలో కేంద్ర ప్రభుత్వం స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాల్లో భాగంగానే విదేశీ పామాయిలను తక్కువ ధరలకు దిగుమతి చేపిచ్చి ఎక్కువ ధరలకు భారతదేశంలో అమ్మి కార్పొరేట్లకు లాభాలు గడించడానికి విదేశీ స్సుఖాన్ని తగ్గించారని ఆయన అన్నారు దీని వలన దేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సాహంతో పామాయిల్ సాగు చేస్తున్న రైతుల యొక్క ఆశలు నిర్వీర్యం చేసినట్టు అయిందని ఆయన తెలిపారు పామాయిల్ సాగు ఒక సంవత్సరంలో పంట చేతికి వచ్చేది కాదని నాలుగు సంవత్సరాలు రైతులు కష్టపడి సాగు చేస్తేనే పంట దిగుబడి వస్తుందని ఆయన అన్నారు అటువంటి పామాయిల్ రంగంలో సాగు చేస్తున్న రైతులను రోడ్డున పడేసే విధంగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం రైతాంగ వ్యతిరేక విధానం తప్ప మరొకటి కాదని ఆయన దుయ్యబట్టారు దీనిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రకటనలు చేసి చేతులు దులుపుకోవడం సరికాదని రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని అఖిలపక్ష రైతు సంఘాలను ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టాలని దేశవ్యాప్తంగా అన్ని రాజకీయ పార్టీలతో రైతు సంఘాలతో కేంద్ర ప్రభుత్వ విధానాలపై పోరాడాలని ఆయన ప్రభుత్వానికి హితవు పలికారు ప్రభుత్వం పామాయిల్ రంగంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి రాష్ట్రంలో మూడున్నర లక్షల ఎకరాలు సాగులోకి తీసుకొచ్చిందని ఆయన అన్నారు హైదరాబాదు ఆర్టీసీ క్రాస్ రోడ్ వద్ద పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ కి సంబంధించిన భూములను కారు చౌకగా పారిశ్రామికవేత్తలకి విక్రయించి ప్రభుత్వ భూము లను అమ్మటం ఆ రంగాన్ని నిర్వీర్యం చేసేట టువంటి కుట్రలను కూడా రైతాంగం తిప్పి కొట్టా లని ఆయన పిలుపునిచ్చారు పామాయిల్ టన్ను గెలలుకి మద్దతు ధర ను ప్రభుత్వం చట్టబద్ధం చేయాలని 25 వేల రూపాయలకు తగ్గకుండా మద్దతు ధర ఉంచాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీ కృష్ణ నాయకులు ఎలమంచి శ్రీనివాసరావు కాకా కృష్ణ వీరభద్రం నాగిరెడ్డి చైతన్య తదితరులు పాల్గొన్నారు




## గిరిజన దర్బార్, ప్రజావాణికి అధికారులు సకాలంలో హాజరు కావాలి

**ఐటీడీఏ పీవో రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట**

భద్రాచలం, సెప్టెంబర్ 27(ప్రభాతవార్త):



భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యాలయంలో నేడు నిర్వహించనున్న గిరిజన దర్బార్, ప్రజావాణి కార్యక్ర మానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు, డివిజన్ అధికారులు సకాలంలో హాజరు కావాలని ఆదివారం ఒక ప్రకటన ద్వారా ఐటీడీఏ పీవో బి. రాహుల్, సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట తెలిపారు. గిరిజనులు, ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యా దులను లిఖితపూర్వకంగా అందజేయాలని సూచించారు. సంబంధిత అధికా రులు ఉదయం 10.30 గంటలకు భద్రాచలం ఐటీడీఏ, సబ్ కలెక్టర్ కార్యా లయాల్లోని సమావేశ మందిరాలకు తప్పనిసరిగా హాజరు కావాలని పేర్కొన్నారు.

## సిపిఎం తొలితరం మహిళా ఉద్యమ నేత కొమరం స్వరాజేశ్వరమ్మ

**మాజీ ఎంపీ మిడియం బాబురావు**

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 27)

దుమ్ముగూడెం మండలం సీతానగరం గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు కామ్రేడ్ కొమరం స్వరాజేశ్వరమ్మ చిత్రపటానికి భద్రాచలం మాజీ ఎంపీ డాక్టర్ మిడియం బాబురావు సీనియర్ నాయకురాలు భక్తుల హైమావతి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు ఆదివారం కొమరం స్వరాజ్యేశ్వరమ్మ సంస్మరణ సభ సిపిఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య అధ్యక్షతన జరిగింది ఈ సభలో సిపిఎం పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు మాజీ ఎంపీ మిడియం బాబురావు మాట్లాడుతూ సిపిఎం పార్టీ సీనియర్ నాయకురాలు తొలితరం మహిళా ఉద్యమ నేత కొమరం స్వరాజేశ్వరమ్మ స్ఫూర్తితో భవిష్యత్తులో ఉద్యమించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు స్వరాజేశ్వరమ్మ ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీ నుండి అనేక ఉద్యమాల పోరాటాల్లో ముందుండి పోరాటం చేసిన నాయకురాలని నేటి తరానికి ఆదర్శ నేతగా మంచి పేరు ప్రతిష్టలు పొంది భద్రాచలం నియోజవర్గ స్థాయిలో ఉద్యమ పోరాటాల్లో ముందుండి పనిచేశారని గుర్తు చేశారు ముఖ్యంగా వాజేడు నుండి మొదలుకొని భద్రాచలం వరకు వ్యవసాయ కూలి రేట్లు పెంచడం కోసం ఆ ప్రాంతంలో జరుగుతున్న అక్రమాలను అరికట్టే విధంగా ఐక్య పోరాటాలు చేయడంలో ముందుండి నడిపిన నాయకురాలని



సిపిఎం పార్టీకి ఓ కార్యకర్తగా చేరి అంచలంచెలుగా మహిళా సంఘం ఉద్యమాల్లో ఉమ్మడి రాష్ట్రస్థాయి సభ్యురాలుగా పనిచేశారని మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగిన ఎదిరించి నిలబడే వారని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మచ్చా వెంకటేశ్వర్లు రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య రాష్ట్ర కమిటీ సభ్యుడు ఏజే రమేష్ మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచి రవికుమార్ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు చింతూరి వెంకటరావు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ ఎంబి నర్సారెడ్డి స్వరాజేశ్వరమ్మ కుమారుడు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్ కొమరం పణేశ్వరమ్మ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ మర్మం చంద్రయ్య కొర్స చిలకమ్మ బండారు శరత్ బాబు సరియం కోటేశ్వరరావు యలమంచి శ్రీనుబాబు కొమరం చంటి కొడాలి లోకేష్ సోయం వీర్రాజు మహమ్మద్ బేగ్ సర్పంచ్ సరియం రాజమ్మ కాక కృష్ణ సున్నం నరసింహ చారి కూరం వీరభద్రం సోయం నాగమణి గుడ్ల రామ్మోహన్ రెడ్డి కొమరం శ్రీనివాస్ రావు పెద్ద కూతురు అలివేలీ మాజీ సర్పంచ్ సిహెచ్ మిత్ర హరిబాబు కనకారావు రంగయ్య వీరస్వామి ఇంకా తదితరులు పాల్గొన్నారు

## భగత్‌సింగ్ ఆశయాలు యువతకు స్ఫూర్తి

భద్రాచలం క్రైమ్, ప్రభాతవార్త:

భగత్‌సింగ్ త్యాగం, ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విద్యార్థులు ప్రజా సమస్యలపై పోరాడాలని పీడీఎస్‌యూ నాయకులు పిలుపుని చ్చారు. భద్రాచలంలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలో ఆదివారం పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో భగత్‌సింగ్ జయంతి వేడుకలు నిర్వహించారు. తొలుత భగత్‌సింగ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు."ఇంక్విలాబ్ జిందాబాద్" నినాదాలతో పాఠశాల ప్రాంగణం మార్మోగింది. మాజీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ తిప్పని సిద్ధులు, డాక్టర్ భాను ప్రసాద్ ముఖ్య అతిథులుగా హాజర య్యారు. భగత్‌సింగ్ కేవలం స్వాతంత్ర్య సమరయోధుడే కాకుండా యువతలో విప్లవ చైతన్యం రగిలించిన స్ఫూర్తిదాత అని వారు పేర్కొన్నారు. 23 ఏళ్ల వయసులోనే దేశ స్వాతంత్రం కోసం ప్రాణత్యాగం చేసిన ఆయన జీవితం యువతకు ఆదర్శమన్నారు. కేంద్ర శాసనసభలో బాంబు ఘటనను బ్రిటీష్ ప్రభుత్వానికి నిరసన స్వరం వినిపించేందుకే చేపట్టిన చర్యగా వివరించారు. దేశంలో పాసిస్టు విధానాలను తరిమికొట్టేందుకు విద్యార్థులు ప్రజాస్వామ్య విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు దండుగుల రామ్‌చరణ్, జిల్లా కార్యదర్శి మునిగెల శివప్రశాంత్, సాయి, పల్లవి, రజిత తదితరులు పాల్గొన్నారు.

## గౌతమీ తీరాన నదీహారతి విశిష్టత

**పితృపక్ష తొలిరోజున గోదావరి మాతకు ప్రత్యేక హారతి**

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త:



దక్షి ణ అయోధ్యగా ప్రసిద్ధిగాంచిన భద్రాచలం లోని గౌతమీ తీరాన ఆదివారం నిర్వహించిన గోదావరి నదీహారతి ఆధ్యాత్మిక వైభవాన్ని సంతరించుకుంది. ఆది వారం భాద్రపద బహుళ పాడ్యమి మహాలయ పితృపక్షాల తొలిరోజు కావడంతో గోదావరి మాతకు, శ్రీ సీతారామచంద్రస్వామివారికి, పితృదేవతలకు ప్రత్యేక హారతులు సమర్పించారు. భద్రాద్రి కరకట్ట వద్ద నిర్వహించిన కార్యక్రమంలో భద్రాద్రి పురోహితుల సంఘం అధ్యక్షుడు రామవజ్జల రవికుమార్ పాల్గొని భక్తులకు పితృపక్షాల విశిష్టతను వివరించారు. గణపతి పూజ, దీపోత్సవం అనంతరం గోదావరి మాతకు అష్టోత్తర శతనామార్చన నిర్వహించారు. లోకకల్యాణం కోసం ప్రతి ఆదివారం నిర్వహిస్తున్న నదీహారతిలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొంటున్నారని రవికుమార్ తెలిపారు. ఇటీవల గోదావరికి వచ్చిన వరదలు తగ్గుముఖం పట్టి రైతులు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉండాలని గోదావరి మాతను ప్రార్థించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం శాంతి మంత్ర పఠనం నిర్వహించి భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. కార్యక్రమంలో పురోహితులు ఉమామహేశ్వర ఆచార్య, రామాచార్యులు, సత్యప్రసాద్ శర్మ, తేజశర్మ, తిరుపతిరావు, సత్యనారాయణరెడ్డి, శివ, చంద్రశేఖర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల కమిటీ ఎన్నిక

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (సెప్టెంబర్ 27)

ఆదివాసి సంక్షేమ పరిషత్ దుమ్ముగూడెం మండల కమిటీ ఎన్నిక ఆదివారం పర్ణశాల పంచాయతీ పరిధి లో పిరాయిగూడెం గ్రామంలో జరిగింది ఆదివాసి సంక్షేమ పరిషత్ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కొర్స రామచంద్రయ్య ఉపాధ్యక్షుడు కుర్సం సీతయ్య ప్రధాన కార్యదర్శి మట్టా లింగమూర్తి గౌరవ సలహాదారులు తెల్లం కామరాజు కొర్స అర్జున్ లతో పాటు 19 సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు సంఘం రాష్ట్ర నాయకత్వం జిల్లా నాయకత్వం ఉపాధ్యాయ రాష్ట్ర నాయకత్వం ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా దుమ్ముగూడెం మండల కమిటీ ఎన్నిక జరిగింది అనంతరం నాయకులు మాట్లాడుతూ కొమరం భీమ్ స్ఫూర్తితో ఆదివాసీల హక్కుల సాధన కొరకు ఉద్యమించి హక్కులను సాధించే దిశగా ముందుకు వెళ్లాలని అన్నారు ఆదివాసి సంక్షేమ పరిషత్ సంఘానికి కట్టుబడుతూ ఆదివాసి సమస్యల పట్ల ఏజెన్సీ చట్టాలను కాలరాస్తున్న అవినీతి అధికారులను ప్రశ్నించే గొంతుకగా మండల కమిటీ నాయకులు పని చేయాలన్నారు ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోయం కామరాజు ఏటిప రాష్ట్ర ఆర్గనైజర్ సవలం వీరస్వామి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు సోందె మల్లుదొర ఉపాధ్యక్షుడు కుర్సం రవి నాయకులు పాల్గొన్నారు.

## సీతమ్మ వారి నార చీరలను ముంచెత్తిన వరద

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (సెప్టెంబర్ 27)

దుమ్ముగూడెం మండలం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాల లో సీతవాగు వద్ద ఉన్న సీతమ్మ వారి నారచేరల ప్రదేశం గోదావరి వరదల్లో మునిగిపోయాయి గత కొన్ని రోజులుగా గోదావరి ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ



వర్షాలకు గోదావరి నది నీటిమట్టం పర్ణశాల వద్ద పెరిగింది దీంతో గోదావరి బ్యాక్ వాటర్ సీత వాగు ద్వారా సీతమ్మ వారి నారచీరల ప్రదేశం వద్దకు చేరి ఆ ప్రాంతాన్ని వరదతో ముంచెత్తింది దీంతో అక్కడ ఉన్న శ్రీరాముని రాతి సింహాసనం వామన గుంటలు సీతమ్మ వారి నార చీరలు ప్రదేశం సీతమ్మ వారి విగ్రహం గోదావరి వరదల్లో మునిగిపోయాయి ఆ ప్రదే శంలో ఉంటున్న చిరు వ్యాపారస్తుల దుకాణ సము దాయాల్లో కూడా వరద నీరు చేరడంతో ఆ ప్రాంతం మొత్తం నీటిమయంగా మారింది పర్ణ శాలకు వచ్చిన యాత్రికులు సీతమ్మ వారి నార చీరల ప్రదేశం తిలకించకుండానే వెనుతిరిగారు

# తెలంగాణ వైతాళికుల జయంతి, వర్ధంతి కార్యక్రమాల్లో మంత్రులు పాల్గొని గౌరవం ఇవ్వాలి

**పగడాల నాగరాజు**

**ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 27, (ప్రభాతవార్త)**



ఖమ్మంస్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ తొలిదశ ఉద్యమకారుడు, తెలంగాణ కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదులుకున్న మహనీయుడు ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ అని బీఆర్ఎస్ పార్టీ మాజీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ జిల్లా గ్రంధాలయ చెర్మన్ ఖమర్ అన్నారు.ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ గారి జయంతి సందర్భంగా ఖమ్మం నగర బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో లకారం ట్యాంక్‌బండ్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా పగడాల నాగరాజు మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య, చాకలి ఐలమ్మ, ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ వంటి తెలంగాణ వైతాళికులు, ఉద్యమకారులు చేసిన త్యాగాలను నేటి తరానికి తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు.నాటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల. చంద్రశేఖర్ రావు తెలంగాణ వైతాళికుల సేవలను గుర్తించి, వారి ..జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించే విధంగా నిర్ణయం తీసుకున్నారని నాగరాజు తెలిపారు. వారి చరిత్రను, త్యాగాలను ప్రభుత్వ కార్యక్రమాల ద్వారా ప్రజలకు తెలియజేసే విధంగా చర్యలు చేపట్టారని పేర్కొన్నారు.అదే విధంగా ఖమ్మం మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చొరవతో, నిత్యం వేలాది మంది ప్రజలు సందర్శించే లకారం ట్యాంక్‌బండ్‌పై తెలంగాణ వైతాళికులు, తెలంగాణ తొలిదశ ఉద్యమకారుల విగ్రహాలను ఏర్పాటు చేసి, నేటి తరానికి వారి చరిత్రను పరిచయం చేయాలనే ఆలోచనకు రూపకల్పన చేయడం జరిగిందన్నారు.అయితే ప్రస్తుతం ప్రభుత్వం అధికారికంగా జయంతి, వర్ధంతి కార్యక్రమాలను నిర్వహిస్తున్నప్పటికీ, సంబంధిత మంత్రులు స్వయంగా హాజరై మహనీయులకు నివాళులు అర్పించకపోవడం బాధాకరమని నాగరాజు అన్నారు.ప్రభుత్వం అధికారికంగా కార్యక్రమాన్ని నిర్వహించడం మంచి విషయమేనని, అయితే సంబంధిత మంత్రి స్వయంగా కార్యక్రమానికి హాజరై పూలమాల వేసి నివాళులు అర్పిస్తేనే ఆ కార్యక్రమానికి మరింత గౌరవం, ప్రాధాన్యత వస్తుందని అన్నారు. మంత్రులతో పాటు ప్రజాప్రతినిధులు కూడా పాల్గొని మహనీయుల సేవలను స్మరించుకోవాలని కోరారు.బీసీ సమాజానికి చెందిన తెలంగాణ వైతాళికులు, ఉద్యమకారుల జయంతి, వర్ధంతి కార్యక్రమాలకు మంత్రులు స్వయంగా హాజరై గౌరవం ఇవ్వాలని నాగరాజు డిమాండ్ చేశారు. వేదికలపై బీసీల గురించి మాట్లాడటంతో పాటు, బీసీ మహనీయుల పట్ల గౌరవాన్ని ఆచరణలో కూడా చూపించాలని అన్నారు.తెలంగాణ కోసం పోరాడిన మహనీయుల చరిత్ర ఒక వర్గానికి మాత్రమే పరిమితం కాదని, అది మొత్తం తెలంగాణ సమాజానికి సంబంధించిన వారసత్వమని తెలిపారు. వారి విగ్రహాలను, వారి జయంతి-వర్ధంతి కార్యక్రమాలను గౌరవప్రదంగా నిర్వహించడం ద్వారా నేటి తరానికి వారి పోరాట స్ఫూర్తిని అందించవచ్చని పగడాల నాగరాజు అన్నారు...తెలంగాణ వైతాళికుల త్యాగాలను గౌరవించాలి.. వారి చరిత్రను భావితరాలకు అందించాలి.. జయంతి, వర్ధంతి కార్యక్రమాల్లో మంత్రులు స్వయంగా పాల్గొని మహనీయులకు ఘన నివాళులు అర్పించాలి అని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం ,కూరాకుల వలరాజు,షకీన ,పాల నాగేశ్వరావు, రఫీ, ఉస్మాన్, సైదాహుస్సేన్, సద్దాం, మాదిరాజు శ్రీనివాసరావు, నెమలి కిషోర్, వల్లూరి విజయ్, పోలెపొంగు వెంకట్, వుల్లోజు శ్రీనివాస్ ,దేవరకొండ నాగేశ్వరావు,తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా అంతర్జాతీయ పర్యాటక దినోత్సవ వేడుకలు

**ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 27: (ప్రభాతవార్త)**




స్థానిక లకారం ట్యాంక్ బండ్ ప్రాంగణంలో అంతర్జాతీయ పర్యాటక దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా, అట్టహాసంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్ ముఖ్య అతిథిగా హాజర య్యారు.!! అంతర్జాతీయ పర్యాటక దినోత్స వాన్ని పురస్కరించుకొని నిర్వహించిన యువ స్కూల్, యువ కాలేజి పోటీల్లో గెలుపొందిన పాఠశా లలు, కళాశాలల విద్యార్థినీ విద్యార్థులకు జిల్లా అటవీ అధికారి బహుమతుల ప్రదానం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ అధికారి అనూజ్ అగర్వాల్ మాట్లాడుతూ, జిల్లాలో అనేక పర్యా టక ప్రాంతాలు అయినా వెలుగుమట్ల అర్బన్ పార్క్, పులిగుండాల ఎకో టూరిజం, లకారం ట్యాంక్ బండ్, ఖమ్మం ఖిల్లా, నేలకొండపల్లి బౌద్ధ స్తూపం, వైరా, పాలేరు లాంటి రిజర్వా యర్లు పర్యాటకులకు ఆహ్లాదం ఇచ్చే విధంగా ఉన్నాయని తెలిపారు.వేడుకల్లో కళాకారులు, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను విశేషంగా ఆకట్టు కున్నాయి.!! వేడుకల్లో భాగంగా తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే సంగీత విభా వరి, న్యూ విజన్ హైస్కూల్ విద్యార్థిని భాగ్య సాన్వి బృందంచే శాస్త్రీయ స్వాగత నృత్యం, జాతీయ నృత్యకారిణి లక్ష్మణ్యచే శాస్త్రీయ నృత్య ప్రదర్శన, టీజీఎస్ డబ్ల్యూడీసీ చెందిన శ్రీకళ అండ్ టీమ్ (10 మంది)చే జానపద మేళవింపు (టీజీడబ్ల్యూఆర్ఎస్) కుసుమంచికి చెందిన చిన్మయి బృందంచే సెమీ క్లాసికల్ డ్యాన్స్, దుర్గచే శాస్త్రీయ నృత్యం ప్రేక్షకులు ఎంతో ఉత్సా హంగా తిలకించారు. ఈ వేడుకల్లో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవి బాబు, జిల్లా టూరిజం అధికారి సుమన్ చక్ర వర్తి, వివిధ శాఖల అధికారులు, తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు, ప్రజలు పాల్గొన్నారు.

# గంజాయి సేవిస్తున్న వ్యక్తుల అరెస్టు

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త**

ఖమ్మంలో గంజాయి సేవిస్తున్న వ్యక్తులు ఖమ్మం టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. శని వారం రాత్రి ఖమ్మం సరిత క్లినిక్ వైపు ఐ. జు .రమేష్, సిబ్బంది తో పెట్రోలింగ్ కొరకు వెళ్తుం డగా, ఖాళీ స్థలం లో ఒక స్కూటీ తో ఉండి పారిపోతుండగా వార్ని పట్టుకొని విచారించగా వారు గత కొంత కాలంగా ఓడిస్సా నుండి గం జాయి కొని తెచ్చుకొని తాగుచు న్నాము అని, చెప్పగా వారిపై కేసు నమోదు చేసి ఈరోజు కోర్ట్ కు రిమాండ్ నిమిత్తం పంపనైనది. మొత్తం గంజ ాయి 545గ్రాములు, దాని ధర ర్పి.25,000/, వారిపేర్లు ఖమ్మం కు చెందిన 1) షేక్ గోరెమియా , 2)చేకూరి సురేష్ కుమార్ ,3) షేక్ ముషరాఫ్ అలీ , 4)) గజ్జల !! గజ్జి చరణ్ మైనర్ బాయ్స్ , వారి వద్ద నుండి ఒక సెల్ ఫోన్ మరియు ఒక స్కూటీని సీజ్ చేసి అరెస్టు చేసి కోర్టుకు రిమాండ్ చేసినట్లు తెలిపారు.






# మానవ జీవితాన్ని ప్రతిబింబించేవి రాచమళ్ళ కథలు

**కాళోజీ అవార్డు గ్రహీత సీతారాం**

**ప్రభాతవార్త గాంధీ చౌక్ సెప్టెంబర్ 27:**

మానవ జీవితాన్నీ ప్రతిబింబించేలా రాచమల్ల ఉపేందర్ కథలు ఉన్నాయని ప్రముఖ సాహితీవేత్త , కాళోజీ అవార్డు గ్రహిత సీతారాం పేర్కొన్నారు. అక్షరాల తోవ సాహిత్య సంస్థ ఆధ్వర్యంలో ఖమ్మం జెడ్పీ మీటింగ్ హాల్ లో ప్రముఖ రాచమల్ల ఉపేందర్ రచించిన కథల పుస్తకం ఉడికిన మెతుకు, సమీక్షల పుస్తకం అక్షరానుభూతి సంపుటిని ఆదివారం సాయంత్రం ఆవిష్కరించారు. ఈ. సందర్భంగా సీతారాం మాట్లాడుతూ సమాజ గమనాన్ని పరిశీలిస్తే అనేక కథలు రాయవచ్చని అన్నారు. రాచమల్ల తన చుట్టూ జరిగే సంఘటనలను విస్తృతంగా పరిశీలిస్తారని, అందుకే అనేక అద్భుతమైన కథలు రాశారని కొనియాడారు... కథా, కవితా రచయితగా , సమీక్షకునిగా, పాటల రచయిత గా, గాయకుడిగా అనేక ప్రక్రియల్లో ప్రావీణ్యాన్ని చూపెడుతున్నారని అన్నారు. తొలుత సమీక్షల పుస్తకాన్ని ప్రముఖ బాల సాహిత్యవేత్త పొత్తూరి సీతారామరావు ఆవిష్కరించారు. కథల పుస్తకాన్ని కన్నెగంటి వెంకటయ్య, సమీక్ష పుస్తకాన్ని కొండ్రు బ్రహ్మం పరిచయం చేశారు. నామా పురుషోత్తం, సయ్యద్ షఫీ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో పుస్తక రచయిత రాచమల్ల ఉపేందర్ , ప్రముఖ రచయిత్రి వురిమల్ల సునంద, ప్రముఖ కవులు కోమాకుల సీతారాములు, లెనిన్ శ్రీనివాస్, ములక సురేష్, కపిల రాంకుమార్, కొమ్మవరపు కృష్ణయ్య, యనగందుల దేవయ్య, సిహెచ్ ఆంజనేయులు, అమ్మ ఒడి రత్న మహర్షి, నాగమోహన్, వేము రాములు, గద్దపాటి శ్రీనివాస్, రేళ్ల శ్రీనివాస్ , గరిడేపల్లి శోభనాద్రి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఆరోగ్య పథకం వెల్నెస్ సెంటర్ లో ఖాళీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం.....

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ఖమ్మంలోని ఈహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్‌లో తాత్కాలిక ప్రాతిపదికన నియామకాలు**

**సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 9 వరకు దరఖాస్తు ఫారంలు జారీ**

**అక్టోబర్ 12 సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తుల స్వీకరణ**

**ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్27:( ప్రభాతవార్త)**

ఉద్యోగుల ఆరోగ్య పథకం (ఈ హెచ్ ఎస్ ) వెల్నెస్ సెంటర్, ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి, ఖమ్మంలో ఖాళీగా ఉన్న వివిధ పోస్టులను అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన భర్తీ చేసేందుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈహెచ్ఎస్ వెల్నెస్ సెంటర్‌లో ఖాళీగా ఉన్న మెడికల్ ఆఫీసర్ - 01 (ఓసిజి), డెంటల్ డాక్టర్ - 02 (ఓసిజి), ఫిజియోథెరపిస్ట్ - 02 (ఓసిజి, బీసీ ఏజి ) పోస్టులతో పాటు, ల్యాబ్ టెక్నీషియన్ పోస్టు - 01 (ఎస్సీ జి౹౹), నర్సింగ్ ఆఫీసర్ 03 (బీసీ ఏ జి, ఓసి జి, పిడబ్ల్యుడి విజువల్), ఫార్మసిస్ట్ 02 (ఓసి జి, బీసీ ఏ జి ) పోస్టులను భర్తీ చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.అర్హులైన అభ్యర్థులు దరఖాస్తు ఫారంను సెప్టెంబర్ 28 నుంచి అక్టోబర్ 9 వరకు పొంది, పూర్తి చేసిన దరఖాస్తులను అక్టోబర్ 12 సాయంత్రం 4.00 గంటలలోపు సమర్పించాలని సూచించారు.నియామక ప్రక్రియ నిర్దేశిత నిబంధనలు, అర్హతలు, రిజర్వేషన్, ఇతర నియమ నిబంధనలకు లోబడి, అవుట్‌సోర్సింగ్ ఏజెన్సీ ద్వారా పూర్తిగా తాత్కాలిక ప్రాతిపదికన నిర్వహించబడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. నియామకానికి సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తు ఫారములు, నిబంధనలు, షరతుల కోసం www.gghkhammam.com వెబ్‌సైట్‌ను సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు చిరస్మరణీయం

**తెలంగాణ ఉద్యమంతో పాటు బడుగు బలహీన వర్గాల కోసం జీవితాంతం పోరాటం జిల్లా కలెక్టర్ అంకిత్**

కొత్తగూడెం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

తెలంగాణ ఉద్యమకారుడు, స్వాతంత్ర్య సమరయోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ త్యాగాలు, పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమని జిల్లా కలెక్టర్ అంకిత్ అన్నారు. ఆదివారం ఐడీఓసీ కార్యాలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. 1969 తొలి దశ తెలంగాణ ఉద్యమంలో కొండా లక్ష్మణ్ బాపూజీ కీలకంగా పాల్గొన్నారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం దీక్ష చేపట్టడంతో పాటు మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదులుకున్నారని గుర్తుచేశారు. ప్రత్యేక తెలంగాణ సాధనతో పాటు బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం కృషి చేశారని పేర్కొన్నారు. పేదలు, వెనుకబడిన వర్గాల కోసం తన ఆస్తులను సైతం దానం చేసిన త్యాగశీలి బాపూజీ అని కలెక్టర్ కొనియాడారు. ఆయన ఆశయాలు, సేవా స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీసీ అభివృద్ధి అధికారి పి.విజయలక్ష్మి, బీసీ సంఘ నాయకులు చిప్పా శ్రీనివాస్, ఇమ్మడి ఉదయ్ కుమార్, మోత్కూరి ధర్మారావు, బి.సత్యనారాయణ, గమలాపురం సత్యనారాయణ, కొదుమూరు సత్యనారాయణ, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఈసీ జ్ఞానేష్ కుమార్ చర్యలు దుర్మార్గం.

**ఎన్నికల వ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న కేంద్రం. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:



కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేష్ కుమార్ రాజ్యాంగ విరుద్ధమైన, ఏకపక్ష పోకడలతో భారత ఎన్నికల వ్యవస్థను పూర్తిగా భ్రష్టు పట్టిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆదివారం పాల్వంచ పార్టీ కార్యాలయం సీఆర్ భవన్‌లో జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల, పట్టణ కార్యదర్శులు, ప్రజాసంఘాల జిల్లా ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రధాన ఎన్నికల అధికారితో కుమ్మక్కై ప్రజాస్వామ్య వ్యవస్థల స్వయంప్రతిపత్తిని కాలరాస్తోందని మండిపడ్డారు. కేంద్ర ఎన్నికల సంఘంలో తోటి కమిషనర్ల అభ్యంతరాలను సైతం లెక్కచేయకుండా జ్ఞానేష్ కుమార్ ఓటర్ల జాబితాల సవరణ ప్రక్రియలో అక్రమాలకు పాల్పడటం బహిర్గతమైందని, ఈ ఉదంతం దేశవ్యాప్తంగా ప్రజాస్వామ్యవాదులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పేర్కొన్నారు. స్వతంత్రంగా వ్యవహరించాల్సిన రాజ్యాంగబద్ధ సంస్థలను కేంద్రం తమ చెప్పుచేతల్లో పెట్టుకుని ప్రజాస్వామ్యానికి తూట్లు పొడుస్తోందని ఆరోపించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకతను దెబ్బతీసే చర్యలను ఏమాత్రం ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. పాలకుల అప్రజాస్వామిక, నిరంకుశ పోకడలను ఎండగడుతూ ఎన్నికల వ్యవస్థ, రాజ్యాంగ పరిరక్షణ కోసం కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో విస్తృత ప్రజా ఆందోళనలకు పూనుకోనున్నట్లు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు సర్ రెడ్డి పుల్లారెడ్డి సలిగంటి శ్రీనివాస్ నరాటి ప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు మూడ్ గణేష్, కంచర్ల జమలయ్య, కందుల భాస్కర్, జి వీరస్వామి, భూక్యా దసురు, ఉప్పుశెట్టి రాహుల్, మండల పట్టణ కార్యదర్శులు డి సుధాకర్, కుమారి హనుమంతరావు, బాన శీను, బొప్పిశెట్టి సత్యనారాయణ ఉడత ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

# కారుకొండ బౌద్ధ గుహలపై పర్యాటక దృష్టి

**ప్రపంచ పర్యాటక దినోత్సవంతో వెలుగులోకి చారిత్రక వారసత్వం**

కొత్తగూడెం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని కారుకొండ-రామవరం బౌద్ధ గుహలు మరోసారి పర్యాటక దృష్టిని ఆకర్షించాయి. ప్రపంచ





పర్యాటక దినోత్సవాన్ని పురస్కరించుకుని గుహల వద్ద నిర్వహించిన కార్యక్రమంతో ఈ ప్రాంత చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. బౌద్ధ గుహలు, పురాతన నిర్మాణాల పరిరక్షణతో పాటు పర్యాటకులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాల్సిన అవసరాన్ని కార్యక్రమంలో ప్రస్తావించారు. పర్యాటక ప్రాంతాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో స్థానికులు, విద్యార్థులు, యువత భాగస్వామ్యం కీలకమని అధికారులు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమం నిర్వహించి గుహల పరిసరాలను శుభ్రం చేశారు. బాధ్యతాయుతమైన పర్యాటకంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. పర్యాటకుల భద్రత, మార్గదర్శకత్వంలో సేవలందిస్తున్న టూరిజం పోలీసులను సత్కరించారు. అదనపు కలెక్టర్ ఎం. విద్యా చందన, జిల్లా పర్యాటక నోడల్ అధికారి బి.



అనూషతో పాటు సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, బుద్దిస్ట్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఆర్‌సీఎస్ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా విటల్ ఏకగ్రీవ ఎన్నిక

కొత్తగూడెం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ సభ్యుడిగా ప్రముఖ న్యాయవాది విటల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శ్రీ వారాహి ప్రతినిధి బి. సురేష్ ఆయనను హృదయపూర్వకంగా అభినందించారు. సేవాభావంతో పనిచేసే విటల్‌కు ఐఆర్‌సీఎస్‌లో కీలక బాధ్యత లభించడం అభినందనీయమని



పేర్కొన్నారు. కొత్త బాధ్యతలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలను విస్తృతం చేయాలని ఆకాంక్షించారు. ఆయన సేవా ప్రయాణం విజయవంతంగా కొనసాగాలని బి. సురేష్ శుభాకాంక్షలు తెలిపారు.




# వర్షాలు.. 24 గంటల కంట్రోల్ రూమ్

**అత్యవసర సమాచారం ఉంటే 08744241950కు ఫోన్ చేయండి**

కొత్తగూడెం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:



జిల్లాలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉండటంతో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. మరో ఐదు రోజుల పాటు వర్ష హెచ్చరికలు ఉన్న నేపథ్యంలో ఎలాంటి విపత్కర పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై తక్షణ స్పందన కోసం ఐడీఓసీలో 24 గంటలూ పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేశారు. ఐడీఓసీలోని జి-19 గదిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ 08744241950 నంబర్‌తో 24 7 అందుబాటులో ఉంటుందని కలెక్టర్ తెలిపారు. మూడు షిఫ్టుల్లో సిబ్బందిని నియమించి ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, అత్యవసర సమాచారాన్ని సంబంధిత శాఖల అధికారులకు వెంటనే చేరవేసేలా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. కంట్రోల్ రూమ్‌కు వచ్చే ప్రతి ఫోన్ కాల్‌ను ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేసి, సమస్య తీవ్రతను బట్టి సంబంధిత శాఖ అధికారులకు సమాచారం అందించాలని సిబ్బందిని ఆదేశించారు. వర్షాలు, వరదల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన ప్రాంతాల్లో సహాయక చర్యలను వేగవంతం చేయాలని సూచించారు. వర్షాలు, వరదలు లేదా ఇతర అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు వెంటనే 08744241950 నంబర్‌కు సమాచారం అందించాలని కలెక్టర్ అంకిత్ కోరారు.

## ప్రజావాణికి అధికారులు డుమ్మా కొట్టొద్దు

**ఉదయం 10 గంటలకే కలెక్టరేట్‌కు చేరుకోవాలి**

కొత్తగూడెం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి పరిష్కరించేందుకు నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా శాఖల అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ అంకిత్ ఆదేశించారు. సెప్టెంబర్ 28న కలెక్టరేట్‌లో జరిగే ప్రజావాణికి అధికారులు ఉదయం 10 గంటలకే హాజరుకావాలని సూచించారు. ప్రజావాణి ఉదయం 10.30 గంటలకు ప్రారంభమవుతుందని, ప్రజల నుంచి అందే ఫిర్యాదులను సంబంధిత అధికారులు వెంటనే స్వీకరించి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రజలు తమ సమస్యలను లిఖితపూర్వకంగా సమర్పించాలని సూచించారు. ప్రజల సౌకర్యార్థం భద్రాచలం సబ్‌కలెక్టర్ కార్యాలయం, కొత్తగూడెం ఆర్డీవో కార్యాలయంతో పాటు అన్ని మండల ప్రజాపరిషత్ కార్యాలయాల్లోనూ ప్రజావాణి నిర్వహించనున్నట్లు తెలిపారు.

## కారుకొండ బౌద్ధ ఆరామాలను అభివృద్ధి చేయాలి

**పర్యాటకులకు తెలిసేలా ప్రచార బోర్డులు ఏర్పాటు చేయాలి**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:



కారుకొండ-రామవరం గుట్ట ప్రాంతంలోని పురాతన బౌద్ధ ఆరామాలను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి మౌలిక వసతులు కల్పించాలని బహుజన విజ్ఞాన వేదిక కన్వీనర్ జెబి శౌరి కోరారు. ఈ మేరకు అడిషనల్ కలెక్టర్ విద్యా చందన, జిల్లా పర్యాటక నోడల్ అధికారి అనూషకు వినతిపత్రం అందజేశారు. ఆరామాల చరిత్ర, విశిష్టతను ప్రజలకు తెలియజేసేలా ప్రధాన రహదారులపై ప్రచార బోర్డులు, ఆర్చిలు ఏర్పాటు చేయాలని కోరారు. పరిసరాలను శుభ్రపరిచి చెట్లు నాటడంతో పాటు ఫెన్సింగ్, కాంపౌండ్ గేటు ఏర్పాటు చేయాలని, జంతు బలులు జరగకుండా రక్షణ చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గాదె ఇన్నయ్య, బలరాం, కొచ్చర్ల కమలారాణి, చంద్రమౌళి, బిక్కులాల్ తదితరులు పాల్గొన్నారు.

# మనం మారగలం మనమే మార్చగలం

**బోనకల్, ప్రభాతవార్త :**




దోపిడీ, అణచివేత, పీడన, ప్రకృతి విధ్వంసం లేని వర్గరహిత సమాజం నిర్మించడమే కమ్యూనిస్ట్ కర్తవ్యమని పల్లెప్రపంచం ఫౌండేషన్ అధ్యక్షులు పల్లా కొండలరావు తెలిపారు. ఆదివారం బోనకల్ సిపిఎం కార్యాలయంలో స్టడీ సర్కిల్ కన్వీనర్ తెల్లాకుల శ్రీనివాసరావు అధ్యక్షతన మంచి కమ్యూనిస్ట్ ఎలా ఉండాలి? అనే అంశంపై పల్లా కొండలరావు ఉపన్యసించారు. సమాజంలో మార్పు అనివార్యంగా ఉంటుందని తెలిపారు. మనిషి తన మనుగడ కోసం ప్రకృతిపై పోరాటం చేస్తాడన్నారు. ఈ సందర్భంగా చారిత్రక పరిణామ క్రమంలో నిర్దిష్ట దశలో మానవ సంబంధాల్లో వర్గాలు ఏర్పడి వర్గపోరాటాలు జరుగుతున్నాయన్నారు. ఉత్పత్తి క్రమంలో దోపిడీ జరగడానికి ఉత్పత్తి సాధనాలపై యాజమాన్యం ఎవరిది అనేది కీలకమైన అంశం అన్నారు. ఉత్పత్తి సాధనాలపై సమిష్టి హక్కు ఉంటే ప్రణాళికా బద్ధమైన సంపద సృష్టి, పంపిణీలో అసమానతలు లేకుండా అందరికీ పని అందరికీ విశ్రాంతి సాధ్యమేనన్నారు. ఇది సాధ్యం చేయాలంటే సుదీర్ఘ వర్గపోరాటానికి నాయకత్వం వహించే కమ్యూనిస్ట్ లు స్వయం సాధనతో మేధోశ్రమతో కమ్యూనిస్ట్ సిద్ధాంతాన్ని ఆకళింపు చేసుకుని దానిని మెళుకువగా కార్యాచరణలో అన్వేషించాలని తెలిపారు. అన్యవర్గ ధోరణులు వదిలించుకోవడానికి కమ్యూనిస్ట్ సిగ్గు పడాల్సిన పని లేదని అది నిత్య కర్తవ్యంగా పెట్టుకుని తాను మారుతూ ప్రజల్లో మార్పు కోసం నిరంతరం కృషి చేయాలని కోరారు. మనం మారగలం మనమే మార్చగలం అన్నది నమ్మకం కలగాలంటే మార్క్సిస్టు శాస్త్రీయ సిద్ధాంతాన్ని సంపూర్ణంగా అవగాహన చేసుకోవాలన్నారు. బూర్జువా విప్లవంలో విజయోన్మాదం తలకెక్కడం దోపిడీ కొత్త రూపంలో కొనసాగడం చూస్తుంటామని ఆ ధోరణులు చొరబడకుండా కమ్యూనిస్ట్ విప్లవం జయప్రదం అయిన తర్వాత కూడా సమిష్టి కృషి జరగాలన్నారు. వర్గపోరాటం, కమ్యూనిస్ట్ ప్రణాళిక, నిర్మాణంలపై సైద్ధాంతిక అవగాహన పెంచుకుని స్వయం సాధనతో రాటుదేలడమే మంచి కమ్యూనిస్ట్ లక్షణం అన్నారు. నిరంతర పోరాటంలో వ్యక్తిగత జీవితంలో, విప్లవోద్యమ భాగ స్వామ్యంలో ఆచరణ ఆధారంగా తనను తాను మెరుగుపరచుకోవాలన్నారు. ఈ స్టడీ సర్కిల్ లో దొండపాటి నాగేశ్వరావు, కిలారు సురేష్, బంధం శ్రీనివాసరావు, జొన్నలగడ్డ సునీత, కూచిపూడి మురళి, దొండపాటి సత్యనారాయణ, కంసాని సూర్యప్రకాష్ రావు, గద్దె రామారావు, కొమ్మినేని సీతారాములు, రచ్చ శివ, చామర్తి వెంకటేశ్వర్లు, పొన్నం రామకృష్ణ, పొన్న ఉపేందర్, కొండేటి అప్పారావు, ఏసుపోగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మధ్య సామాన్యుడిలా.. డిప్యూటీ సీఎం భట్టి

## ముదిగొండ స్టాల్‌లో కూర్చొని టీ తాగుతూ ఆప్యాయ పలకరింపులు

**ముదిగొండ, ప్రభాతవార్త:**

ప్రజలతో మమేకమై, వారి సమస్యలను స్వయంగా తెలుసుకుంటూ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నిరాడంబరతను చాటుకున్నారు. మధిర నియోజకవర్గ పర్యటనలో భాగంగా శనివారం ముదిగొండ మండల కేంద్రానికి వచ్చిన ఆయన,



తన కాన్వాయ్‌ను నిలిపి స్థానిక 'నీల్ కమల్ టీ స్టాల్' వద్ద బల్లపై కూర్చొని సామాన్యుడిలా టీ తాగారు. ఉప ముఖ్యమంత్రి తమ మధ్యకు వచ్చి సాధారణ వ్యక్తిలా కూర్చోవడంతో స్థానికులు, ప్రయాణికులు ఆసక్తిగా ఆయనను కలుసుకున్నారు. యువత సెల్ఫీలు దిగేందుకు ఉత్సాహం చూపగా, భట్టి విక్రమార్క ప్రతి ఒక్కరినీ చిరునవ్వుతో పలకరిస్తూ ఆప్యాయంగా మాట్లాడారు. ప్రజా సంక్షేమంపై ఆరా.. సమస్యలకు భరోసా టీ స్టాల్ పరిసరాల్లోని మహిళలను పలకరించిన ఉప ముఖ్యమంత్రి వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. అనంతరం రోడ్డు పక్కన చిరు వ్యాపారం నిర్వహిస్తున్న బానోతు రాంజీ, కూరగాయలు



విక్రయిస్తున్న నరసమ్మలను పలకరించి ముదిగొండలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రోడ్డు విస్తరణతో గతంలో కంటే రహదారి వెడల్పు పెరగడం సంతోషంగా ఉందని నరసమ్మ తెలిపారు. అయితే విస్తరణలో ఇళ్లు కోల్పోయామని కొందరు ఆయన దృష్టికి తీసుకురాగా, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ఇళ్లు కోల్పోయిన వారికి



ప్రభుత్వం తరఫున ఇళ్లు కల్పిస్తామని భరోసా ఇచ్చారు. రోడ్డు పక్కన చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్న పల్లె నాగభూషణంను కూడా భట్టి విక్రమార్క ప్రత్యేకంగా పలకరించారు. ఆయన కులవృత్తి, కుటుంబ పోషణ గురించి అడిగి తెలుసుకున్నారు. దుమ్ము ధూళి కారణంగా ఇబ్బందులు పడుతున్నానని, ఆర్థిక సహాయం అందిస్తే చిన్న డబ్బా ఏర్పాటు చేసుకుంటానని నాగభూషణం కోరారు. దీంతో ఆయన కుమారుడు పల్లె సురేష్ పేరిట 'రాజీవ్ యువ వికాసం' కింద రూ.లక్ష వరకు రుణ సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. వెంకటాపురం గ్రామానికి చెందిన ఎండ్రోటి యశోద అనే నిరుపేద మహిళ తన ఇద్దరు ఆడపిల్లలతో అద్దె ఇంట్లో ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన భట్టి విక్రమార్క, రాబోయే 'ఇందిరమ్మ ఇళ్ల' జాబితాలో ఆమెకు ఇంటి స్థలంతో పాటు ఇల్లు



మంజూరు చేయాలని అక్కడే ఉన్న సర్పంచ్‌ను ఆదేశించారు. అభివృద్ధి పనుల ఆకస్మిక తనిఖీ అనంతరం ముదిగొండలో నిర్మాణంలో ఉన్న 50 పడకల కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను భట్టి విక్రమార్క ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు జరిగిన పనుల పురోగతిని పరిశీలించి, మిగిలిన పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. పట్టణంలో కొనసాగుతున్న రోడ్డు విస్తరణ, సీసీ రోడ్లు, భూగర్భ డ్రైనేజీ పనులను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించి నాణ్యతా ప్రమాణాలు పాటించాలని సూచించారు. ఒకవైపు నియోజకవర్గంలో అభివృద్ధి పనులను సమీక్షిస్తూ, మరోవైపు సామాన్య ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తీరుపై ముదిగొండ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# పంట నష్టపోయిన రైతులకు పరిహారం

**మధిర సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని వంగవీడు గ్రామం వద్ద నూతనంగా నిర్మిస్తున్న జవహర్ ఎత్తిపోతల పథకం పైప్ లైన్ వలన నష్టపోతున్న రైతులకు ఎకరాకు 50 వేల రూపాయల పరిహారం అందిస్తున్నట్లు నిర్వాహక బాధ్యులు తెలిపారు. ఆదివారం గ్రామంలో పైప్ లైన్ నిర్వహణ వలన పంట నష్టపోయిన పత్తి రైతుల పొలాలను పరిశీలించిన అధికారులు జేఈ మహేష్ ఈ జె ఈ శివసాగర్ పివిఆర్ ఏజీఎం విజయభాస్కర్ భాష జిల్లా కాంగ్రెస్ నాయకులు కర్నాటి రామారావు గ్రామ సర్పంచ్ భూక్య నాగేశ్వరరావు ఉప సర్పంచ్ కొత్తపల్లి నరసింహారావు పోచేపల్లి శంకర్రావు కర్నాటి రామ్మోహన్రావు తదితరులు



పరిశీలించి రైతులతో మాట్లాడారు. గుర్తించిన ప్రతి ఎకరాకు 50 వేల చొప్పున పరిహారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని కంపెనీ నిర్వాహకులు రైతులకు తెలిపారు.




## చీఫ్ ఎలక్షన్ కమిషన్ తక్షణమే రాజీనామా చేయాలి

**మధిర సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**



భారత ప్రజాస్వామ్యానికి పట్టుకొమ్మగా ఉన్న ఎన్నికల సంఘాన్ని ప్రక్షాళన చేసే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని మహాత్మ గాంధీ శాంతి సేన, కాక్రోచ్ జనతపార్టీ నాయకులు పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని వైయస్సార్ జంక్షన్ లో దేశ చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ రాస్తారోకో నిర్వహించారు. ప్రజాస్వామ్యానికి కొట్టుకొమ్మగా ఉన్న దేశ ఎన్నికల ప్రక్రియలో ప్రధాన భూమిక పోషిస్తున్న పౌరుల ప్రాథమిక ఓటు హక్కుకు భద్రత కరువైందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడే దిశగా ఎన్నికల సంఘం నిర్వహించాల్సిన నిష్పక్షపాత పారదర్శక విధానాలకు తిలోదకాలిచ్చి భారతీయ జనతా పార్టీ నాయకుల గుప్పిట్లో కీలుబొమ్మగా మారి ఓటు చోరీ ప్రక్రియకు తెర తీసి దేశవ్యాప్తంగా జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును తారుమారు చేసేందుకు జరుగుతున్న కుట్రలను ఇకపై జరగనీయమని హెచ్చరించారు. ప్రపంచంలోనే బలమైన ప్రజాస్వామ్య దేశంగా ఉన్న మన దేశంలో రాజ్యాంగ పరిధిలో హక్కులను కాపాడాల్సిన ఎన్నికల సంఘం ముఖ్య అధికారి జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలను అమలు చేస్తున్నారని ప్రతిపక్షాలు చేస్తున్న బలమైన ఆరోపణలను కేంద్రం పట్టించుకోకుండా జ్ఞానేశ్ కుమార్ కు వంతపడడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ప్రజాస్వామ్యవాదులు ప్రత్యేకించి దేశ భవిష్యత్తుకు పునాదులుగా నిలవాల్సిన యువత రాజ్యాంగాన్ని ప్రజల హక్కులను కాపాడుకునే లక్ష్యంతో దేశవ్యాప్తంగా కాక్రోచ్ జనతా పార్టీ నిర్వహిస్తున్న మహా ఉద్యమ పోరాటంలో భాగస్వాములు కావాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఎస్ నాగేశ్వరరావు మహాత్మా గాంధీ శాంతి సేన కన్వీనర్ మొగిలి శ్రీను విజయకుమార్ బొడ్డు సురేష్ ప్రతి వాసు అనిల్ వేణు పుష్ప ఉపేంద్ర పలువురు స్వచ్ఛంద సేవకులు యువత పాల్గొన్నారు.

## 42 ఏళ్ల జ్ఞాపకాలు పంచుకున్న మిత్రులు

**మధిర సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మేధానాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో



1983లో టెన్త్ చదివిన విద్యార్థులు ఆదివారం నిర్వహిం చారు. ఆత్మీయంగా, ఆనందోత్సాహాల మధ్య ప్రకృతిలో ఒక రోజు పాత జ్ఞాపకాలతో, కొత్త ఆనందాలతో అనే భావనతో నిర్వహించిన ఈ కార్యక్రమం లో నాటి సహాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ బాల్య జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. మిట్టగుట్ట శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దర్శనం, అనంతరం శివుని దర్శనం చేసుకుని కార్యక్రమాలను ప్రారంభించారు. సహాధ్యాయులంతా కలిసి ఆత్మీయ భోజనం చేసి, ఒకరినొకరు పలకరించుకుంటూ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. ఆటలు, వినోద కార్యక్రమాలు నిర్వహించగా, చిన్ననాటి స్నేహితులంతా ఉత్సాహంగా పాల్గొని సందడి చేశారు. తాము చదువుకున్న నిధానపురం పాఠశాలను సందర్శించి, తమ విద్యార్థి జీవితంలోని మధురమైన జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. పాఠశాల ప్రాంగణంలో కొంత సమయం గడిపి, నాటి అనుభవాలను ఒకరితో ఒకరు పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, జీవితంలో ఎన్ని సంవత్సరాలు గడిచినా పాఠశాల రోజులు, చిన్ననాటి స్నేహాలు ఎప్పటికీ మరిచిపోలేనివని, ఇలాంటి ఆత్మీయ సమ్మేళనాలు పాత స్నేహబంధాలను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. చదివిన పాఠశాల ఒక్కటే..పంచుకున్న జ్ఞాపకాలు జీవితాంతం అనే సందేశంతో సాగిన ఈ ఆత్మీయ సమ్మేళనం అందరి హృదయాల్లో మధురమైన జ్ఞాపకంగా నిలిచిందనీ పేర్కొన్నారు

వార్త



# గోదావరిలో మోగిన ప్రమాద ఘంటికలు

- భద్రాద్రికి వరద ముప్పు
- గోదావరి ఉగ్రరూపం
- అప్రమత్తమైన యంత్రాంగం
- ఎగువ వరద.. దిగువన ఉత్కంఠ
- రైతుల గుండెల్లో వరద గుబులు
- పంట పొలాలపై వరద నీడ
- నెమ్మదించిన వరద ఉధృతి
- అర్ధరాత్రి తర్వాత ఊరట!





**భద్రాచలం, ప్రభాతవార్త:**

గోదావరి మరోసారి ప్రమాద ఘంటికలు మోగించింది. ఎగువ పరివాహక ప్రాంతాల నుంచి భారీగా వరదనీరు తరలివస్తుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం వేగంగా పెరిగింది. ఆదివారం ఉదయం 5 గంటలకు 39.20 అడుగులుగా ఉన్న నీటిమట్టం సాయంత్రం 5 గంటలకు 43.10 అడుగులకు చేరి 9.40 లక్షల క్యూసెక్కుల వరద నీరు ప్రవహించడంతో అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. దీంతో గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తమయ్యారు.

శనివారం సాయంత్రం ఇంద్రావతి, సమ్మక్క సాగర్ నుంచి సుమారు 7.29 లక్షల క్యూసెక్కుల వరదనీటిని దిగువకు విడుదల చేయడం భద్రాచలం వద్ద గోదావరి ఉధృతి పెరగడానికి ప్రధాన కారణంగా అధికారులు చెబుతున్నారు. మరోవైపు చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టు ఆరు గేట్లను రెండు అడుగుల మేర ఎత్తి 7,922 క్యూసెక్కుల నీటిని దిగువనున్న గోదావరిలోకి విడుదల చేశారు.

### వాజేడు వద్ద తగ్గుదల.. భద్రాచలంలో నెమ్మదింపు

అయితే ఎగువ ప్రాంతమైన వాజేడు వద్ద గోదావరి ఉధృతి కొంత తగ్గుముఖం పట్టడం, భద్రాచలం వద్ద కూడా నీటిమట్టం పెరుగుదల వేగం నెమ్మదించడం అధికారులకు కొంత ఊరటనిచ్చింది.

ప్రస్తుత పరిస్థితులను బట్టి ఆదివారం అర్ధరాత్రి తర్వాత గోదావరి క్రమంగా తగ్గుముఖం పట్టే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయినప్పటికీ పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

### వరద గుప్పెట్లో పంట పొలాలు

సెప్టెంబర్‌లోనే మరోసారి గోదావరి ఉధృతి పెరగడంతో పరివాహక ప్రాంతాల ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ముఖ్యంగా గోదావరి పరివాహక ప్రాంతాల్లో ఇప్పటికే వేలాది ఎకరాల్లో రైతులు మిర్చి, పత్తి సాగు చేస్తున్నారు. పత్తి పంట చేతికొచ్చే దశలో ఉండగా.. మిర్చి పంటకు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేస్తున్న సమయంలో వరద ముప్పు రైతులను కలవరపెడుతోంది.

గోదావరి మరింత పెరిగితే తీర ప్రాంతంలోని పంట పొలాల్లోకి నీరు చేరి భారీగా పంట నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. గత వరదల అనుభవాలను గుర్తుచేసుకుంటూ.. ఈసారి కూడా పంటలు దెబ్బ తింటే ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.

### అధికారులు అప్రమత్తం

మొదటి ప్రమాద హెచ్చరిక నేపథ్యంలో గోదావరి పరివాహక ప్రాంతాల్లో అధికారులు అప్రమత్తమయ్యారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను ఎప్పటికప్పుడు పరిస్థితిని గమనిస్తూ జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు. నీటిమట్టం పెరుగుదల, ఎగువ నుంచి వస్తున్న వరద ప్రవాహం, వాజేడు-భద్రాచలం మధ్య పరిస్థితులను అధికారులు నిరంతరం పరిశీలిస్తున్నారు.

### ప్రస్తుతం గోదావరి ఉధృతి పెరుగుదల

నెమ్మదించడం, ఎగువన కొన్ని ప్రాంతాల్లో తగ్గుదల సంకేతాలు కనిపించడం కొంత ఊరటనిస్తున్నా.. అర్ధరాత్రి తర్వాత నీటిమట్టం ఏ మేరకు తగ్గుతుందనేది కీలకంగా మారింది. దీంతో అధికారులు, పరివాహక ప్రాంతాల ప్రజలు రాత్రంతా అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. గోదావరి సమీపంలో ఉన్న మండలాల అధికారులను అప్రమత్తం చేశారు.

# అదనపు రుసుములు.. తిరిగి చెల్లింపుకు నిరాకరణ?

- **టీజీఎస్ఆర్టీసీ సరకు రవాణా సేవలపై వినియోగదారుల ఆవేదన.**
- **పార్సిల్ సేవల్లో అక్రమాలపై విచారణ చేపట్టాలని డిమాండ్.**
- **టీజీఎస్ఆర్టీసీ సరకు రవాణా సిబ్బంది తీరుపై ఫిర్యాదు.**
- **పార్సిల్ అందకపోయినా తిరిగి చెల్లింపు లేదంటూ వినియోగదారుల ఆరోపణ.**
- **అదనపు రుసుములు,దురుసు ప్రవర్తనపై టీజీఎస్ఆర్టీసీకి ఫిర్యాదు.**
- **సరకు రవాణా సేవల్లో పారదర్శకత కల్పించాలని వినియోగదారుల విజ్ఞప్తి.**
- **టీజీఎస్ఆర్టీసీ సరకు రవాణా సేవలపై చర్యలు తీసుకోవాలని డిపో మేనేజర్‌కు ఫిర్యాదు.**




**కొత్తగూడెం, సెప్టెంబర్ 27,ప్రభాత వార్త:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని టీజీఎస్ఆర్టీసీ సరకు రవాణా (కార్గో) సేవల తీరుపై పలువురు పార్సిల్ వినియోగదారులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పార్సిల్ బుకింగ్ సమయంలో నిర్ణయించిన రుసుములకు అదనంగా రూ.20 చొప్పున వసూలు చేస్తున్నారని, అయితే కొన్ని సందర్భాల్లో పార్సిళ్లను సకాలంలో అందజేయకుండా, తిరిగి చెల్లింపు (రీఫండ్) కోరినప్పుడు కూడా అధికారులు, సిబ్బంది సరైన స్పందన ఇవ్వడం లేదని వారు ఆరోపించారు.

వినియోగదారుల కథనం ప్రకారం, అదనంగా వసూలు చేస్తున్న మొత్తాలకు సరైన రసీదులు ఇవ్వడం లేదని, పార్సిల్ అందకపోతే తిరిగి చెల్లింపు కోరిన సందర్భంలో "తిరిగి చెల్లింపు ఉండదు.. మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి.. డిపో మేనేజర్ కూడా ఏమీ చేయలేరు" అంటూ కొందరు సిబ్బంది దురుసుగా మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ వ్యవహారంపై కొత్తగూడెం డిపో మేనేజర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పినా, బాధ్యతారహితంగా స్పందించడం పట్ల వినియోగదారులు తీవ్ర నిరాశ వ్యక్తం చేశారు. పార్సిల్ అందజేత, అదనపు రుసుముల వసూలు, తిరిగి చెల్లింపు విధానం, సిబ్బంది ప్రవర్తనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

అలాగే టీజీఎస్ఆర్టీసీ సరకు రవాణా సేవలను మరింత పారదర్శకంగా నిర్వహించి, వినియోగదారులకు మెరుగైన సేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పార్సిల్ వినియోగదారులు కోరారు. ప్రస్తుతం ఈ అంశం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

# నిశ్శబ్దంగా.. "కాకతీయుల కోటగుట్ట"..!!



**జూలూరుపాడు, ప్రభాతవార్త, సెప్టెంబరు 27:**

ఒకప్పుడు రాజుల అడుగుజాడలు.. సైనికుల పహారా.. శత్రువుల కదలికలను గమనించిన గస్తీ కేంద్రాలు.. నేడు మాత్రం పచ్చని చెట్ల మధ్య నిశ్శబ్దంగా నిలిచిన గుట్టలు. కాలం మారింది. పాలకులు మారారు. రాజ్యాలు అంతరించిపోయాయి. కానీ చరిత్ర ఆనవాళ్లు మాత్రం కొన్ని ప్రాంతాల్లో ప్రకృతి ఒడిలోనే మిగిలిపోయాయి. అలాంటి చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రాంతంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం బేతాళపాడు సమీపంలోని ఎత్తైన గుట్టలపై ఉన్న కోటగుట్టను స్థానికులు గుర్తుచేసుకుంటున్నారు......

కాకతీయుల కాలంలో తెలంగాణ ప్రాంతంలో దుర్గాలు, గుట్టలపై రక్షణ స్థావరాలు నిర్మించడం, శత్రువుల కదలికలను ముందుగానే గుర్తించేలా ఎత్తైన ప్రాంతాలను వినియోగించడం జరిగినట్లు చారిత్రక ఆధారాలు సూచిస్తున్నాయి. గుట్టలపై కోటగోడలు, బురుజులు, నీటి నిల్వల వంటి రక్షణ ఏర్పాట్లు చేసిన ఉదాహరణలు తెలంగాణలో ఉన్నాయి....

### ఆ గుట్ట ఎత్తే రక్షణకు ఆయుధంగా...

కాకతీయులు విస్తారమైన ప్రాంతాన్ని పాలించారు. వారి పాలనా కాలంలో రక్షణ వ్యవస్థకు, దుర్గ నిర్మాణానికి ప్రాధాన్యం ఉండేది. తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో కాకతీయుల కాలానికి చెందిన మట్టి కోటలు, రాతి గోడలు, బురుజుల ఆనవాళ్లు ఇప్పటికీ కనిపిస్తున్నాయి. కాలక్రమంలో అవి శిథిలమవుతున్న ఉదాహరణలు కూడా ఉన్నాయి. ఈ నేపథ్యంలో బేతాళపాడు సమీపంలోని కోటగుట్టపై ఉన్న రాతి నిర్మాణాల ఆనవాళ్లు, రాతి గోడలు, బురుజుల అవశేషాలు, సొరంగాలు, నీటి నిల్వ నిర్మాణాలు, ఇతర పురావస్తు ఆధారాలు ఉండడం వలన సమగ్ర పరిశీలన చేయాల్సిన అవసరం ఉంది.

### ఆ గుట్టపై ఏముంది..!?

స్థానికంగా కోటగుట్టగా పిలువబడుతున్న ఈ ప్రాంతంలో



కలిసిపోతున్న నేపథ్యంలో, మిగిలి ఉన్న ఆనవాళ్లను గుర్తించి నమోదు చేయడం అత్యవసరం.

### గుట్ట ప్రాంతాన్ని పరిశోధిస్తే.. పూర్వ వైభవం వెలుగులోకి

కోటగుట్టపై పురావస్తు శాఖ అధికారుల బృందంతో శాస్త్రీయ సర్వే నిర్వహించాలి. గుట్ట మొత్తం భౌగోళిక సర్వే చేయడంతో పాటు కనిపించే నిర్మాణ అవశేషాలను మ్యాపింగ్ చేయాలి. అవసరమైతే పురావస్తు తవ్వకాలు చేపట్టి అక్కడి చరిత్రను వెలికితీయాలి. అక్కడ శిలా నిర్మాణ అవశేషాలు లేదా ఇతర పురాతన వస్తువులు లభిస్తే వాటిని శాస్త్రీయంగా సంరక్షి ంచి, కోటగుట్ట చరిత్రను అధికారిక రికార్డుల్లోకి తీసుకురావాల్సిన అవసరం ఉంది.

### పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసే అవకాశం

**బేతాళపాడు ఎత్తైన గుట్టపై చరిత్ర ఆనవాళ్లు**

**కాకతీయుల కాలం నాటి నిర్మాణాలపై ఆసక్తి**

**పరిశోధిస్తే వెలుగులోకి రానున్న చారిత్రక సంపద**

**పురావస్తు శాఖ దృష్టికి నోచుకోని "కోటగుట్ట"**

**సంరక్షణకు దూరమైన శతాబ్దాల వారసత్వం**

బేతాళపాడు సమీపంలోని కోటగుట్టకు ప్రధాన ఆకర్షణ దాని భౌగోళిక స్వరూపమే. చుట్టుపక్కల ప్రాంతాన్ని పరిశీలించేందుకు అనుకూలంగా ఉండే ఎత్తైన గుట్టలు అప్పటి పాలకులకు వ్యూహాత్మకంగా ఉపయోగపడే అవకాశం ఉంది. శత్రు సైన్యాల రాకను దూరం నుంచే గుర్తించడం, పరిసర ప్రాంతాలపై నిఘా ఉంచడం, అవసరమైనప్పుడు రక్షణ చర్యలు చేపట్టడం వంటి అవసరాలకు ఇలాంటి ఎత్తైన ప్రదేశాలను ఉపయోగించిన చరిత్ర తెలంగాణలో కనిపిస్తుంది. అందువల్లే కోటగుట్ట పేరులోనే ఒక చారిత్రక సంకేతం దాగి ఉందనే అభిప్రాయం స్థానికుల్లో ఉంది. అయితే ఈ



కనిపించే ప్రతి రాయి చరిత్రకు సాక్ష్యమని చెప్పడం కంటే, అక్కడి ఆనవాళ్లను శాస్త్రీయంగా నమోదు చేయడం ముఖ్యం. గుట్టపై కనిపించే రాళ్ల నిర్మాణం, పాత గోడల ఆనవాళ్లు, సహజ గుహలు, నీటి నిల్వ ప్రదేశాలు, శిలా అవశేషాలు వంటి వాటిని పురావస్తు నిపుణులు పరిశీలిస్తే ఆ ప్రాంతం గత చరిత్రపై మరింత స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

శాసనం ఏదైనా వెలుగులోకి వస్తే మాత్రం కోటగుట్ట చరిత్రకు మరింత బలమైన ఆధారం లభించే అవకాశం ఉంటుంది.

గుట్టపై ఉన్న నిర్మాణ అవశేషాలు ఏ కాలానికి చెందినవో శాస్త్రీయంగా నిర్ధారించాల్సిన అవసరం ఉంది.

### కాకతీయుల దుర్గ నిర్మాణానికి ప్రతిబింబమా...!?

కాకతీయుల పాలన తెలంగాణ చరిత్రలో ప్రత్యేక అధ్యాయం. అనుమకొండ, ఓరుగల్లు కేంద్రాలుగా ఎదిగిన

### చరిత్రను కాపాడాల్సిన బాధ్యత

చారిత్రక ప్రాధాన్యత కలిగిన ప్రాంతాలు కేవలం గతాన్ని గుర్తుచేసే ప్రదేశాలు మాత్రమే కావు. అవి భవిష్యత్ తరాలకు చరిత్రను పరిచయం చేసే సజీవ పాఠశాలలు. అందుకే కోటగుట్టను కేవలం ఒక సాధారణ గుట్టగా కాకుండా పురావస్తు దృష్టితో పరిశీలించాల్సిన ప్రాంతంగా చూడాలనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇప్పటికే కాకతీయుల కాలానికి చెందిన అనేక నిర్మాణాలు కాలగర్భంలో

చారిత్రక ప్రాధాన్యత నిర్ధారణ అయితే కోటగుట్టను స్థానిక పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసే అవకాశం కూడా ఉంటుంది. గుట్టకు వెళ్లే మార్గం, సమాచార బోర్డులు, చారిత్రక వివరాలతో కూడిన ప్రదర్శన, వీక్షణ ప్రాంతం, పర్యావరణ పరిరక్షణ వంటి సదుపాయాలు కల్పిస్తే చరిత్రాభిమానులను ఆకర్షించే ప్రాంతంగా మారే అవకాశం ఉంది. జూలూరుపాడు మండలంలోని ప్రకృతి, అడవులు, గుట్టలు, వాగులతో పాటు ఇలాంటి చారిత్రక ప్రాంతాలు వెలుగులోకి వస్తే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యాటక పటంలో మరో ప్రత్యేక గుర్తింపు పొందే అవకాశం ఉంటుంది.

### ఆ గుట్ట మౌనం వీడేదెప్పుడు..?

నేడు కోటగుట్ట నిశ్శబ్దంగా ఉంది. కానీ ఆ నిశ్శబ్దం వెనుక శతాబ్దాల చరిత్ర దాగి ఉండవచ్చన్న ఆసక్తి స్థానికుల్లో ఉంది. ఆ చరిత్ర నిజమా? కాకతీయుల కాలానికి చెందిన ఆనవాళ్లేనా? లేక ఆ తర్వాతి కాలానికి చెందిన దుర్గ నిర్మాణమా? అన్న ప్రశ్నలకు సమాధానం రావాలంటే శాస్త్రీయ పరిశోధనే మార్గం. చరిత్రను ఊహల్లో కాదు.. ఆధారాల్లో వెలికితీయాలి. కోటగుట్టను నిర్లక్ష్యం చేయకుండా ఒకసారి పురావస్తు నిపుణుల కళ్లతో చూడాలి. అప్పుడు ఆ గుట్ట కేవలం గుట్టగా మిగులుతుందా.. లేక శతాబ్దాల చరిత్రకు చిరునామాగా మారుతుందా అనేది తెలుతుంది.



# మున్సిపాలిటీలో.. 'హరివాసుని' అక్రమాలు

- **ముడుపు కట్టంది.. మ్యుటేషన్ ముట్టడా..?**
- **అసెస్మెంట్ నెంబర్లకు 'మొక్కు' చెల్లించాల్సిందేనంటూ ఆరోపణలు**
- **పని చక్కబెడుతున్న 'హరివాసుని' శిష్యుడు**
- **ఫేక్ సర్టిఫికెట్లు అయినా చక్కబెడతారనే ఆరోపణలు**
- **అధికారుల స్పందన ఏది?**




**ఇల్లందు, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**

ఇల్లందు మున్సిపాలిటీలో ఇల్లు, ఖాళీ స్థలాల పేరు మార్పిడి (మ్యుటేషన్), అసెస్మెంట్ నెంబర్ల బదలాయింపు వ్యవహారాలు వివాదాస్పదంగా మారుతున్నాయి. ఈ వ్యవహారాల్లో నిబంధనల కంటే ముడుపులకే ప్రాధాన్యం ఇస్తున్నారంటూ పట్టణంలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆస్తి విలువను బట్టి కొందరు వ్యక్తులకు డబ్బులు చెల్లిస్తే పనులు సులభంగా పూర్తవుతున్నాయని, లేకపోతే ఫైళ్ల పక్కన పెట్టేస్తున్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

### ముడుపు కట్టంది.. మ్యుటేషన్ ముట్టడా..?

మున్సిపాలిటీలో ఆస్తుల పేరు మార్పిడి, అసెస్మెంట్ నెంబర్ల మార్పులకు సంబంధించి దరఖాస్తులు నిబంధనల ప్రకారం పరిశీలించాల్సి ఉండగా, కొన్ని సందర్భాల్లో మధ్యవర్తుల జోక్యం పెరిగిందనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా 'హరివాసుని' పేరుతో ముడుపుల వ్యవహారం నడుస్తోందని పలువురు ఆరోపిస్తున్నప్పటికీ, దీనిపై అధికారికంగా ఎలాంటి నిర్ధారణ వెలువడలేదు.

### అసెస్మెంట్ నెంబర్లకు 'మొక్కు' చెల్లించాల్సిందేనా?

ఇల్లు, ఖాళీ స్థలాలకు సంబంధించిన అసెస్మెంట్ నెంబర్ల పేరు మార్పిడి కోసం దరఖాస్తుదారులు కార్యాలయం చుట్టూ తిరగాల్సి వస్తోందని, కొందరు మధ్యవర్తులను ఆశ్రయిస్తేనే ఫైళ్లు కదులుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బులు చెల్లించకపోతే పైరవీలు చేసినా ఫైల్ ముందుకు కదలదనే విమర్శలు కూడా ఉన్నాయి.

### పని చక్కబెడుతున్న 'శిష్యుడు'..?

మున్సిపాలిటీలో ఓ వ్యక్తి తనకు పరిచయం ఉన్న సిబ్బంది, అధికారులతో మాట్లాడి పనులు చక్కబెడుతున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిన్నపాటి పేరు మార్పిడి నుంచి వివాదాస్పద ఆస్తుల మ్యుటేషన్ వరకు మధ్యవర్తుల పాత్ర ఉందనే ప్రచారం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ ఆరోపణలకు సంబంధించి సంబంధిత వ్యక్తుల వివరణ వెలువడాల్సి ఉంది.

### ఫేక్ సర్టిఫికెట్లు అయినా మ్యుటేషన్ జరిగిందా?

ఇటీవల నకిలీ డెత్ సర్టిఫికెట్, ఫ్యామిలీ మెంబర్ సర్టిఫికెట్లను ఉపయోగించి బ్రతికున్న వ్యక్తికి చెందిన ఆస్తిని మరొకరి పేరుతో బదలాయించినట్లు వచ్చిన ఆరోపణలు మున్సిపల్ వ్యవహారాలపై తీవ్ర చర్చకు దారితీశాయి. సంబంధిత ధ్రువపత్రాల నిజానిజాలు, వాటి ఆధారంగా జరిగిన మ్యుటేషన్ ప్రక్రియ, దరఖాస్తును పరిశీలించిన విధానం తదితర అంశాలపై సమగ్ర విచారణ అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### అధికారుల మోనం.. అనేక అనుమానాలు!

ఫేక్ సర్టిఫికెట్ల వ్యవహారం నిజమైతే వాటిని సమర్పించిన వారిపైనే కాకుండా, వాటి ఆధారంగా ఆస్తి పేరు మార్పిడి చేసిన ప్రక్రియపైనా విచారణ జరగాల్సి ఉంటుంది. సంబంధిత రికార్డులను పరిశీలించి తప్పులు జరిగినట్లు తేలితే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. మున్సిపాలిటీలో చిన్నచిన్న అంశాలపైనా విచారణలు నిర్వహించే అధికారులు, ఇంతటి తీవ్రమైన ఆరోపణలు వెలువడుతున్న నేపథ్యంలో ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

ఆరోపణలు వాస్తవమా? కాదా? అన్నది తేల్చేందుకు సంబంధిత ఫైళ్లు, అసెస్మెంట్ రికార్డులు, మ్యుటేషన్ దరఖాస్తులు, జత చేసిన ధ్రువపత్రాలు, వాటిని పరిశీలించిన అధికారుల వివరాలను ఉన్నతాధికారులు పరిశీలించాల్సిన అవసరం ఉంది.

### ఉన్నతాధికారులు స్పందిస్తారా..?

ఇల్లందు మున్సిపాలిటీలో మ్యుటేషన్, అసెస్మెంట్ నెంబర్ల మార్పిడి వ్యవహారాలపై వస్తున్న ఆరోపణలపై మున్సిపల్ ఉన్నతాధికారులు, జిల్లా స్థాయి అధికారులు సమగ్ర విచారణ చేపడతారా? నకిలీ ధ్రువపత్రాలతో ఏమైనా మ్యుటేషన్లు జరిగి ఉంటే వాటిని రద్దు చేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటారా? లేక ఆరోపణలు ఆరోపణలుగానే మిగిలిపోతాయా? అనేది వేచి చూడాల్సి ఉంది.

# పాల్వంచ మార్కెట్‌లో తూనికల గుట్టు రట్టు

**కొలతల్లో మోసాలకు పాల్పడుతున్న వ్యాపారులపై కొరడా..**

**12 కేసులు నమోదు**



**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**

మార్కెట్‌లో వినియోగదారులకు సరుకుల తూకంలో జరుగుతున్న మోసాలకు అడ్డుకట్ట వేసేందుకు తూనికలు, కొలతల శాఖ అధికారులు రంగంలోకి దిగారు. ఆదివారం పాల్వంచ పట్టణంలోని మాంసం, చికెన్, చేపలు, కూరగాయలు, కిరాణా దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. భద్రాచలం తూనికలు, కొలతల శాఖ అధికారి కె. సుభాష్ ఆధ్వర్యంలో జరిగిన తనిఖీల్లో నిబంధనలకు విరుద్ధంగా తూనికలు, కొలతల పరికరాలను వినియోగిస్తున్న పలువురు వ్యాపారులను గుర్తించారు. ముఖ్యంగా ఆదివారం మార్కెట్‌లో రద్దీ అధికంగా ఉండటాన్ని ఆసరాగా చేసుకుని కొంతమంది వ్యాపారులు తూకాల్లో అక్రమాలకు పాల్పడుతున్నారనే ఫిర్యాదుల నేపథ్యంలో అధికారులు తనిఖీలు చేపట్టారు. తనిఖీల్లో మొత్తం 12 మంది వ్యాపారులపై కేసులు నమోదు చేసి జరిమానాలు విధించారు. ఇందులో చికెన్, మాంసం దుకాణాలకు సంబంధించి 6 కేసులు, కూరగాయల దుకాణాలకు 3, చేపల దుకాణాలకు 2, కిరాణా దుకాణానికి సంబంధించి ఒక కేసు నమోదైంది. అనుమతులు లేకుండా, ధ్రువీకరణ ముద్రలు లేని కాటాలను వినియోగిస్తున్నట్లు గుర్తించిన అధికారులు వాటిపై పెనాల్టీలు విధించారు. అలాగే తప్పుడు తూకాలు చూపుతున్న ఎలక్ట్రానిక్ వేయింగ్ మెషీన్లను స్వాధీనం చేసుకున్నారు. తూకాల్లో తేడా వస్తే చర్యలు తప్పవువ్యాపారులు తప్పనిసరిగా తూనికలు, కొలతల శాఖ నుంచి ధ్రువీకరించిన కాటాలు, వేయింగ్ మెషీన్లనే వినియోగించాలని అధికారి కె. సుభాష్ సూచించారు. వినియోగదారులను తూకాల్లో మోసం చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మార్కెట్‌లో ఇటువంటి తనిఖీలను కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

## మహిళల్లో అక్షరాస్యత పెంపునకు ప్రత్యేక కార్యక్రమం



అశ్వాపురం,ప్రభాతవార్త, సెప్టెంబర్ 27:
అశ్వాపురం మండలం రామచంద్రపురం గ్రామపంచాయతీ పరిధిలో డ్వాక్రా సంఘాల సభ్యులకు వయోజన విద్యలో భాగంగా ఉల్లాస్ కార్యక్రమం నిర్వహించారు.గ్రామ సర్పంచ్ భూరెడ్డి స్వాతి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో వయోజన విద్య పరీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసక్తి ఉన్న మహిళలకు పలకలు అందజేశారు.మహిళల్లో అక్షరాస్యతను పెంపొందించడంతో పాటు చదువుపై ఆసక్తిని పెంచేందుకు నిరంతరం విద్యాబోధన కొనసాగించాలని సర్పంచ్ భూరెడ్డి స్వాతి వెంకటరెడ్డి వివోలను కోరారు. మహిళలు ప్రతిరోజూ కొంత సమయం చదువుకు కేటాయించేలా ప్రోత్సహించాలని సూచించారు.మహిళల సాధికారతకు విద్య ఎంతో కీలకమని, ప్రతి మహిళ అక్షరాస్యురాలిగా మారేలా సమష్టిగా కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వి.వో లు, డ్వాక్రా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రజాప్రతినిధులు,అధికారులకు శిక్షణ

.పినపాక, ప్రభాత వార్త, సెప్టెంబర్ 27.
పినపాక నియోజకవర్గ పరిధిలోని నాలుగు మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులకు నేడు శిక్షణా కార్యక్రమం నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇ బయ్యారం ఎక్స్ రోడ్ లో గల జీవీఆర్. ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంకు పినపాక, కరకగూడెం, అశ్వాపురం, మణుగూరు మండలాలకు చెందిన సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడివోలు, ఎంపీవోలు,ఉపాధి హామీ పథకం సిబ్బంది హాజరుకావాల్సి ఉంటుంది. గ్రామాల సమగ్ర అభివృద్ధిపై అవగాహ నగ్రామస్థాయిలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలను రూపొందించేందుకు ఉద్దేశించిన వికసిత గ్రామ పంచాయతీ ప్రణాళిక పై శిక్షణ ఇవ్వనున్నారు.గ్రామ అవసరాలను గుర్తించి అభివృద్ధి కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా చేపట్టే విధానంపై అవగాహన కల్పించనున్నారు. ఉపాధి హామీ పథకం సంస్కరణలు, మార్గదర్శకాలు,పథకం పేరు మార్పు అంశాలపై సంబంధిత అధికారులు,సిబ్బందికి వివరించనున్నారు. నాలుగు మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్ణీత సమయానికి తప్పక హాజరై శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు సూచించారు.

## అమరవీరుల ఆశయాల కోసం పాటు పడాలి

కొణిజర్ల సెప్టెంబర్ 27 ప్రభాత వార్త:



అమరవీరుల సాధన కోసం కార్యకర్తలు పోరాడాలని సీపీఐ(ఎం) జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ పేర్కొన్నారు. మండల పరిధిలోని చిన్న మునగాల గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ నాయకుడు గుడిమళ్ళ పెంటయ్య దశ దిన కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా నాయకులు తాళ్లపల్లి కృష్ణ,మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు, నాయకులు హాజరై పెంటయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరజీవి కామ్రేడ్ పెంటయ్య కమ్యూనిస్టు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఆదర్శవంతమైన జీవితం గడిపాడని తెలిపారు. ఆయన ఆశయాల బాటలో మనం కూడా నడవాలని,సేవలను కొనియాడారు , కార్యక్రమంలో కొప్పుల కృష్ణయ్య ,పాపగంటి, బెంజిమెన్, ఆశీర్వాదం, చింతనిప్పు నరసింహారావు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రెడ్డి సంక్షేమ సంఘంలోకి మణుగూరు కమిటీ నేత



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27:
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పెద్దమ్మగుడి సమీపంలోని అంబికా ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించిన జిల్లా రెడ్డి సంక్షేమ సంఘం సమావేశంలో నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా జమ్ముల సీతారామిరెడ్డి, కార్యదర్శిగా వై. శ్రీనివాసరెడ్డి, కోశాధికారిగా కల్లెం వెంకటరెడ్డి ఎన్నికయ్యారు. ఈ కమిటీలోకి మణుగూరు నుంచి ఉడుముల తిరుపతిరెడ్డి, శిరపు గణేష్‌రెడ్డి, గుర్రం వెంకటరెడ్డి, ఆలేటి అశోక్‌రెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర్‌రెడ్డి, శ్యామల కొండారెడ్డి, నరెడ్డి రాఘవరెడ్డి, బద్దం శ్రీనివాసరెడ్డి, దేవిరెడ్డి ఆదిరెడ్డిలను ఎన్నుకున్నారు. అలాగే ఏడుళ్ల బయ్యారం నుంచి గంగిరెడ్డి వెంకటరెడ్డి, ముక్కు వెంకటేశ్వర్‌రెడ్డి, కోటపాటి సుబ్బారెడ్డి, బత్తుల వెంకటరెడ్డి, ముక్కు వెంకటేశ్వర్‌రెడ్డి , గట్ల బాల్‌రెడ్డి ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మణుగూరు రెడ్డి సంక్షేమ సమాఖ్య అధ్యక్షుడు నాసిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, కార్యదర్శి ఆలేటి అశోక్‌రెడ్డి, కోశాధికారి గాయం అవినాష్‌రెడ్డితో పాటు కమిటీ సభ్యులు సామ శ్రీనివాసరెడ్డి, ఆదినారాయణరెడ్డి, సారంపల్లి రామ్‌రెడ్డి, బంక్ శ్రీనివాసరెడ్డి, యాకూబ్‌రెడ్డి, లాయర్ రమణారెడ్డి, సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27:
మణుగూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పిరినాకి నవీన్ నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ హక్కులు, సామాజిక న్యాయం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన పోరాటాలు అజరామరమని కొనియాడారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ముందుకు తీసుకెళ్లాలని, యువత ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో పలువురు కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆచార్య కొండ లక్ష్మణ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27:



మాజీ మంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి వేడుకలను మణుగూరు పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మణుగూరులోని బాపూజీ విగ్రహానికి పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు, తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ దుస్సా సమ్మయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కొండ లక్ష్మణ్ బాపూజీ స్వాతంత్ర్య సమరయోధుడిగా, చేనేత కార్మికుల సంక్షేమం, సామాజిక న్యాయం, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జీవితాంతం కృషి చేశారని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు కోట శ్రీనివాస్, తుమ్మ లక్ష్మీనారాయణ, కోట రాంబాబు, వెన్నం వెంకట్రావు, కొలిపాక ప్రభాకర్, స్థానిక ప్రజాప్రతినిధులు కలబోయిన మాధవరావు, గాండ్ల సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## యువతకు ప్రోత్సాహం




మణుగూర, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27:
మణుగూరులో ఆదివారం నేతాజీ వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్టేట్ లెవెల్ క్రికెట్ ఛాంపియన్ గుండె నేహాకు ఉచితంగా క్రికెట్ కిట్‌ను అందజేశారు. క్లబ్ ప్రెసిడెంట్ సామ శ్రీనివాస్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి, పుప్పసాయల శంకర్, తాళ్లపల్లి యాదగిరి గౌడ్ తదితరులు నేహాకు కిట్‌ను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల్లో ప్రతిభ చాటుతున్న యువతకు తగిన ప్రోత్సాహం, సహకారం అందిస్తే జాతీయ స్థాయిలో రాణిస్తారని తెలిపారు. నేహ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మణుగూరుకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ట్రెజరర్ రమేష్, ఉపాధ్యక్షులు వెంకటేశ్వరరావు, బద్రు, కమిటీ సభ్యులు తిరుపతిరావు, ప్రసాద్, శంకర్, రామ్ రెడ్డి, రాంబాబు, ఇతర సభ్యులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

## ట్రయాంగిల్ ప్యాచ్ వద్ద గుంతలు పూడ్చాలి



మణుగూరు, ప్రభాతవార్త, సెప్టెంబర్ 27:
సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా ఓసీ4 ట్రయాంగిల్ ప్యాచ్ మూలమలుపు వద్ద భారీగా ఏర్పడిన గుంతలను తక్షణమే పూడ్చి, రహదారికి శాశ్వత మరమ్మతులు చేపట్టాలని టీ బీ జీ కే ఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ నాగెల్లి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు రహదారి తీవ్రంగా దెబ్బతిని, విధులకు వెళ్లే కార్మికులు, అధికారులు ప్రమాదాల బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా రాత్రి షిఫ్ట్‌లలో రాకపోకలు సాగించే ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాహనాలు పాడవ్వడంతో పాటు విధులకు ఆలస్యమవుతోందని పేర్కొన్నారు. గతంలో పలుమార్లు తాత్కాలిక మరమ్మతులు చేసినా మళ్లీ గుంతలు పడుతున్నాయని, కాబట్టి నాణ్యతా ప్రమాణాలతో శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. అలాగే కార్మికుల రాకపోకల సమయంలో బొగ్గు లారీల వేగాన్ని నియంత్రించి, అవసరమైతే వాటి ప్రయాణాన్ని తాత్కాలికంగా నిలిపివేయాలని అధికారులకు కోరారు.

## నేటి కాంగ్రెస్ భారీ ధర్నాను జయప్రదం చేయండి

అశ్వాపురం,ప్రభాతవార్త సెప్టెంబర్ 27:
జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్న, శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు పిలుపుతో 28న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చౌక్‌లో భారీ ధర్నా నిర్వహించనున్నట్లు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఒరుగంటి రమేష్ బాబు తెలిపారు.సర్ ప్రక్రియలో కాంగ్రెస్ నాయకులు పేర్కొంటున్న అవకతవకలను నిరసిస్తూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. చిన్నచిన్న తప్పుల పేరుతో అర్హులైన ఓటర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించవద్దని,ఓటు హక్కును పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డిమాండ్ చేస్తూ నిరసన చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. అలాగే కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ కుమార్ను పదవి నుంచి తొలగించాలని, కేంద్ర హోంమంత్రి అమిత్ షాను పదవి నుంచి తొలగించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంట లకు నిర్వహించే ఈ ధర్నాకు మండల నాయకులు, గ్రామ కమిటీ నాయ కులు, ముఖ్య కార్యకర్తలు, హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఒరుగంటి రమేష్ బాబు విజ్ఞప్తి చేశారు.

# కొండా బాపూజీ జయంతి వేడుకలు

**ఇల్లందు అర్బన్, సెప్టెంబర్ 27, ప్రభాతవార్త:**

ఇల్లందు ఏరియా జీఎం కార్యాలయంలో తెలంగాణ ఉద్యమ నాయకుడు, స్వాతంత్ర్య సమరయోధుడు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి. కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తొలుత బాపూజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ తెలంగాణ ప్రజల హక్కులు, సామాజిక న్యాయం కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ జీవితాంతం కృషి చేసిన మహనీయుడని అన్నారు. 1915 సెప్టెంబర్ 27న వాంకిడిలో జన్మించిన బాపూజీ స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా



జరిగిన పోరాటంలో చురుకుగా పాల్గొన్నారని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలోనూ కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు. పదవుల కంటే ప్రజల ఆకాంక్షలకు, తెలంగాణ ప్రయోజనాలకు ప్రాధాన్యత ఇచ్చిన బాపూజీ త్యాగం నేటి తరానికి స్ఫూర్తిదాయకమన్నారు. బడుగు, బలహీన వర్గాల సంక్షేమం, చేనేత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఆయన చేసిన కృషిని స్మరించుకోవాలని సూచించారు. బాపూజీ సేవాభావం, నిబద్ధత, త్యాగశీలత, సమాజం పట్ల బాధ్యత వంటి విలువలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. బాపూజీ పోరాటాలు, త్యాగాలను జయంతి రోజున స్మరించుకోవడంతో పాటు ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా సమాజం పట్ల బాధ్యతను నిర్వర్తించాలని జీఎం పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏరియా సేఫ్టీ ఆఫీసర్ రామదాసు, డీజీఎం (పర్సనల్) అజ్మీర తుకారం, డీజీఎం (ఐడీ) ప్రభాకర్ రావు, డీజీఎం (ఫైనాన్స్) నాగలక్ష్మి, పర్చేజ్ ఆఫీసర్ దిలీప్ కుమార్, డీవైఎస్సీ ఈ (సివిల్) వినయ్ సాగర్, ఎన్విరాన్‌మెంట్ అధికారి నరసింహారావు, ఐటీ మేనేజర్ చైతన్య, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి. సుధాకర్, గుర్తింపు సంఘం ప్రతినిధి లచ్చిరాం, ప్రాతినిధ్య సంఘం ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మండలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

**గుండాల, సెప్టెంబరు 27 ప్రభాతవార్త :**

మండలంలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా జిల్లా ఉన్నత అధికారులు ప్రభుత్వం స్పందించి తగు చర్యలు తీసుకోవాలని డివిజన్ నాయకులు శంకరన్న, పి వై ఎల్ జిల్లా అధ్యక్షులు మంగయ్యలు అన్నారు. ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్) ఆధ్వర్యంలో ఆదివారం నడిమిగూడెం గ్రామం లో పి వై ఎల్ గ్రామ కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వుకే శ్రావణ్. అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుండాల మండలంలో ప్రజలు మూడు ప్రధాన సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రధానంగా ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ లేరని ఆసుపత్రిలో గత రెండు నెలలుగా



ఒక్క డాక్టర్ కూడా లేరు. దీంతో మండలంలోని 54 గ్రామాల ప్రజలు వైద్య నిమిత్తం పట్టణాలకు వెళ్లవలసిన దుస్థితి నెలకొంది అన్నారు పారిశుద్ధం లోపం దోమల బెడద: గ్రామపంచాయతీలలో పారిశుద్ధం పూర్తిగా లోపించింది. ఇటీవల కురిసిన వర్షాలకు మురుగు నీరు నిలిచిపోయింది. గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదని, దోమల మందు (ఫాగింగ్) పిచికారీ చేయక పోవడంతో దోమలు విపరీతంగా పెరిగి జ్వరాలు, డెంగ్యూ, మలేరియా కేసులు రోజురోజుకు పెరుగుతున్నాయని అన్నారు. బెల్ట్ షాపుల ముసుగులో గుడుంబా, మత్తు పానీయాలు: మండలంలోని పలు గ్రామాలలో బెల్ట్ షాపుల ముసుగులో అక్రమంగా గుడుంబా, మత్తు పానీయాలు, నాటుసారా అమ్ముతున్నారని దీంతో యువత చెడుదారి పడుతున్నారు, గ్రామాలలో గొడవలు పెరుగుతున్నాయి. ఈ సమస్యలపై తక్షణమే స్పందించకపోతే శిత్రి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం నడిమిగూడెం గ్రామ యువకులు. పూనెం సుధాకర్. జబ్బ గణేష్. పునర్ సతీష్ పూనెం మహేష్. దానసరి జబ్బ సారయ్య దశందర్రావు. పూనెం భరత్. జబ్బ నవీన్. జబ్బ సురేష్. జబ్బ సుమన్. జబ్బ కేశవరావులు పాల్గొన్నారు.

# అభివృద్ధి నిరోధక చర్యల వల్లే ప్రజలు ఓడించారు

## పినపాక నియోజకవర్గ అభివృద్ధికి పాయం కృషి.

**గుండాల, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :**

మీ అభివృద్ధి నిరోధక చర్యల వల్లే టిఆర్ఎస్ పార్టీని ఓడించారని ఆరోపణలు మానుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఊకె బుచ్చయ్య అన్నారు. మండల కేంద్రంలో గుండాల గ్రామ పంచాయతీ అధ్యక్షులు వాంకుడోత్ రమేష్ అధ్యక్షతన నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో లో భాగంగా మండల అధ్యక్షులు ఊకె బుచ్చయ్య , మండల నాయకులు వాంకుడోత్ బీకోజీ (అజయ్) , దామరతోగు గ్రామ పంచాయతీ సర్పంచ్ కల్తి కృష్ణారావు , రోళ్లగడ్డ గ్రామ పంచాయతీ సర్పంచ్ భూక్య మంగమ్మ లు మాట్లాడుతూ గత కొద్దిరోజుల క్రితం మాజీ ఎం.ఎల్.ఎ రేగా కాంతారావు మండల పర్యటన లో కాంగ్రెస్ ప్రభుత్వం పై అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది దీనిని ఉద్దేశించి మేము మరుసటి రోజు మా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి గురుంచి విమర్శించడంతో సరైంది కాదని అన్నారు. వారి ఉనికిని కాపాడుకోవడం కోసమేన పర్యటన లు అని ప్రశ్నించడం జరిగింది దానికి బదులుగా బి ఆర్ ఎస్ మండల నాయకులు చాలా వ్యంగంగా స్పదించిన తీరు హాస్యాస్పదం గా ఉంది వారు మాట్లాడుతుంటే వారి నాయకులే నవ్వుకుంటున్నారని అన్నారు. అలాగే



మండలంలో మా నాయకుడు ఎం అభివృద్ధి చేసాడని ప్రశ్నించారు గా ఒక్కసారి ఇది వినండి అని కాచనపల్లి గ్రామ పంచాయతీ లో జగ్గుతండా నుండి లక్షనిదేవిపల్లి గ్రామానికి 2కోట్ల రూపాయలతో బీటి రోడ్డు సాంక్షన్ చేసాము పనులు కూడా ప్రారంభం అయ్యాయి, అలాగే బాలికల పాఠశాల లో 1.5కోట్ల రూపాయలతో అదనపు బిల్డింగ్ కి నిధులు కేటాయించారు, అలాగే నాగారం బీటీ రోడ్డు నుండి గ్రామానికి 60 లక్షల వ్యయం తో రోడ్డు వేపించాం, మండల కేంద్రంలో రెవెన్యూ అదికారి భవనం నిధులు సరిపోక మధ్యలో ఆగిపోతే అదనంగా 60లక్షలు కేటాయించారు, చీమలగూడెం బీటి రోడ్డు నుండి ఇప్పలగుంపు గ్రామానికి రహదారి నిర్మాణం కొరకు కృషి చేశామన్నారు . మా నాయకుడు వచ్చాక స్వపరిపాలన కోసం సొంత గ్రామ పంచాయతీ భవనాలు నిర్మించారు ఒక్కో బిల్డింగ్ కి 20లక్షల రూపాయల చొప్పున మూడు పంచాయతీ లలో నిర్మించారు, మండల వ్యాప్తంగా 5 చెక్ డ్యాములు సుమారు 10 కోట్ల రూపాయలు విడుదల చేశారు, రంగాపురం సాయనపల్లి మార్గ మధ్యలో మీరు రోడ్డు వేపిస్తా అని మాట ఇచ్చి తప్పుకున్న తాత్కాలిక మరమ్మత్తుల నిమిత్తం 3 సార్లు 17లక్షల వ్యయం తో గ్రావెల్ పోయించి మండల వాసులకు ప్రయాణం ఇబ్బంది లేకుండా చేసాం, అలాగే మండలంలో గడిచిన మూడు సంవత్సరాలనుండి 48 సీసీ రోడ్స్ 2 కోట్ల 64 లక్షల రూపాయల నిధులు కేటాయించడం జరిగింది ఇలా చెప్పుకుంటూ పోతే మండలంలో అనేక అభివృద్ధి పనులు ఇంకా అమలు చేపించే ప్రక్రియ లో ఇటు మండల నాయకులు కానీ అటు మా శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు కానీ అహర్నిశలు కష్టపడుతుంటే మండల బి ఆర్ ఎస్ పార్టీ నాయకుల కండ్లకు కనిపించడం లేదా అని ప్రశ్నించామన్నారు. సమస్యలు తన దృష్టికి వెళ్లిన వెంటనే స్పందించే వెపాయం అలాంటి వ్యక్తి పై తప్పుడు వార్తలతో బురద చల్లాలని చుస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమం జోసఫ్, మండల నాయకులు శీరీ కాసీం, నునావత్ రవి, పాయం గణేష్, సూర్నబాక కిషన్, పల్లపు రాజేష్, బానోత్ నరేందర్, గడ్డం రాజేష్, అరెం రమేష్, వీరసరపు భారత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## 6వ బెటాలియన్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



**...కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:**

6వ బెటాలియన్ చాతకొండ నందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కమాండెంట్ పి.సి.వి.రమణ ,అధికారులు పోలీసు సిబ్బంది కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు కమాండెంట్ మాట్లాడుతూ... రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ చేసిన కృషి చిరస్మరణీయమని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఆయన ఆశయాలు, సేవా స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని కమాండెంట్ సూచించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ అసిస్టెంట్ కమాండెంట్ మరియధాసు, ఆర్. ఐ లు జె.లెనిన్ బాబు, సి.హెచ్.వి. శ్రీనివాసరెడ్డి, జి.వి.రామారావు, బి. జానయ్య, ఆర్.ఎస్.ఐ లు మరియు బెటాలియన్ అధికారులు, పోలీసు సిబ్బంది అందరూ పాల్గొని ఘన నివాళులు అర్పించారు.

## 28న కలెక్టరేట్ వద్ద కాంగ్రెస్ నిరసన

**పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:**

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 28న కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టనున్నట్లు డీసీఎంఎస్ మాజీ ఛైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు



తెలిపారు. పాల్వంచలో కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాటా డారుకేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి సీఈసీ వత్తాసు పలుకుతున్నారని కొత్వాల ఆరోపించారు. సీఈసీ వైఖరిని ప్రజలకు వివరించాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు జరిగే నిరసనకు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ సిరిపురపు లలితకుమారి, ఎస్.ఎ. జలీల్, నరహరి, బాలు నాయక్, భట్టు మురళి, కార్పొరేటర్లు, పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలల్లో టీచర్లే లేరు.. ప్యానల్ తనిఖీలెందుకు?

**కొత్తగూడెం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 27**

ప్రభాతవార్త: ప్రాథమిక పాఠశాలల్లో తగినంత బోధనా సిబ్బంది లేకుండా ప్యానల్ తనిఖీల పేరుతో ఉపాధ్యాయులపై అదనపు ఒత్తిడి పెంచడం సరికాదని తెలంగాణ స్టేట్ ప్రైమరీ టీచర్స్ అసోసియేషన్ (టీఎస్‌పీటీఏ) జిల్లా అధ్యక్షుడు బి.మోతిలాల్, ప్రధాన కార్యదర్శి రజీయా బేగం, మహిళా కార్యదర్శి కుసుమ మంగ అన్నారు. ఒకరిద్దరు, ముగ్గురు ఉపాధ్యాయులతోనే పలు తరగతులకు బోధనతో పాటు హాజరు, యాప్‌లలో వివరాల నమోదు, ఎఫ్ఎల్ఎన్ రికార్డులు, అల్పాహారం, మధ్యాహ్న భోజనం తదితర బాధ్యతలు నిర్వహించాల్సి వస్తోందన్నారు. దీనికి తోడు ప్యానల్ తనిఖీలతో తీవ్ర పని ఒత్తిడి పెరుగుతోందని పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా చిల్వకోడూరు పాఠశాల ఉపాధ్యాయుడు పని ఒత్తిడితో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన ఆందోళనకరమన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడి చొప్పున ఐదుగురిని నియమించిన తర్వాతే తనిఖీలు నిర్వహించాలని, ఉపాధ్యాయులను బోధనేతర పనుల నుంచి మినహాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## స్వయం ఉపాధి అవకాశాలపై ఎమ్మెల్యేకు గిరిజన మహిళల వినతి



దమ్మపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

ఆదివాసీ మహిళలకు శిక్షణ అందించి స్వయం ఉపాధి కల్పించే కార్యక్రమానికి సంబంధించి తమకు ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరుతూ పలువురు మహిళలు ఎమ్మెల్యే జారె ఆదినారాయణకు వినతిపత్రం అందజేశారు. ఆదివారం మండలంలోని గండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యేను కలుసుకున్న మహిళలు తమ సమస్యను సంబంధిత ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగేలా సహకరించాలని కోరారు. ఆదివాసీ మహిళలు సభ్యులకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో ఐటిడిఎ సంస్థల ఆధ్వర్యంలో శిక్షణ పొందడంతో పాటు స్వయం ఉపాధి కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు అవసరమైన నైపుణ్యాలను నేర్చుకున్నామని ఈ క్రమంలో శిక్షణ అనంతరం తమకు ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. ప్రభుత్వం నుంచి అవసరమైన సహాయం అందితే తాము శిక్షణ పొందిన నైపుణ్యాలతో ఉపాధి కార్యక్రమాన్ని కొనసాగించి ఇతర మహిళలకు కూడా ఉపాధి కల్పించే స్థాయికి ఎదగగలమని వారు పేర్కొన్నారు. మహిళలు వివరించిన సమస్యలను, వారి వినతిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి తన వంతు కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గిరిజన ప్రాంతాల్లో మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు పెరగడం శిక్షణ పొందిన వారికి తగిన అవకాశాలు అందడం ముఖ్యమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఫోటో:0201 నివాళులు అర్పిస్తున్న విద్యార్థులు

## వ్యవసాయ కళాశాలలో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి



అశ్వారావుపేట అర్బన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

మండల కేంద్రం అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలో ఆదివారం కొండా లక్ష్మణ్ బాపూజీ 111వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జె హేమంత్ కుమార్ కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ క్రమంలో తెలంగాణ సాధనలో కొండ లక్ష్మణ్ పోరాటం, సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, బోధన, బోధనేతర ఇతర సిబ్బంది పాల్గొని బాపూజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

## మహాధర్నాను జయప్రదం చేయండి .

ములకలపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో పారదర్శకత పాటించాలని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును కాపాడాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 28న జిల్లా కలెక్టరేట్ ధర్నా చౌక్‌లో నిర్వహించనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని ములకలపల్లి మండల కాంగ్రెస్ బీఎల్ఏ కోఆర్డినేటర్ సురభి రాజేష్ కోరారు. ఏఐసీసీ, పీసీసీ పిలుపు మేరకు డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదేశాలతో ఉదయం 10 గంటలకు జరిగే నిరసన కార్యక్రమానికి మండలంలోని బీఎల్ఏలు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ఓటు ప్రజాస్వామ్యానికి పునాది అని, ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడటం ఎన్నికల వ్యవస్థ బాధ్యత అని అన్నారు. ఓటరు జాబితాలో పేర్ల తొలగింపు లేదా మార్పులు జరిగితే పారదర్శకంగా పరిశీలించి, అభ్యంతరాలు తెలిపేందుకు అవకాశం కల్పించాలని కోరారు.

## ప్రధాన కూడళ్లలో మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలి

### 31 గ్రామపంచాయతీల ప్రజలకు తప్పని ఇబ్బందులు

దమ్మపేట రూరల్ సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

:మండల కేంద్రంలోని ప్రధాన వ్యాపార సముదాయాలు, రద్దీ కూడళ్లలో ప్రజా అవసరాలకు అనుగుణంగా మరుగుదొడ్లు లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండల పరిధిలోని సుమారు 31 గ్రామపంచాయతీలకు చెందిన ప్రజలు నిత్యం వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వస్తుంటారు. అయితే అత్యవసర సమయంలో ఉపయోగించుకునేందుకు సరైన ప్రజా మరుగుదొడ్లు అందుబాటులో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు.మార్కెట్ ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, బస్టాండ్ పరిసరాల్లో గంటల తరబడి ఉండే ప్రజలకు కనీస సౌకర్యాలు లేకపోవడం సమస్యగా మారింది. ముఖ్యంగా మహిళలు, వృద్ధులు, చిన్నారులు అత్యవసర పరిస్థితుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఒకటికి, రెండుకు అవసరమైనా ఉగ్గ పట్టుకోవాల్సిన పరిస్థితి నెలకొంది.ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకుని మండల కేంద్రంలోని ప్రధాన వ్యాపార కూడళ్లలో ప్రజా మరుగుదొడ్లను నిర్మించి, వాటిని నిరంతరం పరిశుభ్రంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి అవసరమైన ప్రాంతాలను గుర్తించి మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో జిల్లాకు 26 పతకాలు



కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హనుమకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ముగిసిన రాష్ట్ర జూనియర్ అథ్లెటిక్ ఛాంపియన్‌షిప్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెట్లు సత్తా చాటారు. మొత్తం 26 పతకాలు సాధించి జిల్లా పేరు రాష్ట్రస్థాయిలో నిలబెట్టారని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ కార్యదర్శి కే. మహీధర్ తెలిపారు. ఇందులో 12 బంగారు, 8 రజత, 6 కాంస్య పతకాలు ఉన్నాయి. ఈ సందర్భంగా పతక విజేతలను, అథ్లెటిక్స్ కోచ్ లు పి. నాగేందర్, డి. మల్లికార్జున్ రావు, భద్రాచలం కోచ్ జే. గిరి ప్రసాద్ లను రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ కె. సారంగపాణి, జాతీయ కోచ్ ద్రోణాచారి అవార్డు గ్రహీత నాగపూరి రమేష్, జిల్లా క్రీడల అధికారి మ్. పరంధామ్ రెడ్డి అభినందనలు తెలిపారు. చర్లకు చెందిన ఎం. శ్రీ విద్యా దొర 100 మీటర్ల హర్డిల్స్ లో బంగారు పత్కక, సక్. ముబీన్ షాట్ పుట్ లో ,బంగారు పత్కక,కరకగూడెంకు చెందిన తోలేం శ్రీ తేజ 100 మీటర్ల హర్డల్స్ లో బంగారు పతకం సాధించారు. కొత్తగూడెంకు చెందిన సక్. రియాజ్ పాషా షాట్‌పుట్‌లో బంగారు పతకం మరియు డిస్కస్ త్రో లో రజిత పతకం, మధు ప్రియ జావీలిన్ లో బంగారు పతకం, వేదశ్రీ, షాట్ పుట్ లో కాంశ్య పతకం సాధించారు. దుమ్ముగూడెం కు చెందిన సాయి ఆదిత్య 600 మీటర్ల పరుగు పందెం లో బంగారు పతకం,పాల్వంచ కు చెందిన ర్. అభినవ్ నాయక్ హై జంప్ మరియు డెకతలాన్ లో రెండు బంగారు పతకలు, మ్. పవన్, హై జంప్ లో బంగారు పతకం, 400 మీటర్ల ల హర్డల్ లో కాంశ్య పతకం, మ్. దివ్య, లాంగ్ జంప్ లో బంగారు పతకం, 400 మీటర్ పరుగు పందెం లో కాంశ్య పథకం స్. అక్షిత, డిస్కస్ త్రో లో బంగారం పథకం, జావీలిన్ లో రజిత పతకం,సిద్ద వినయ్ హై జంప్ లో రజిత పతకం, బి. పల్లవి హై జంప్ లో రజిత పతకం, బి. సౌమ్య, జావీలిన్ త్రో లో కాంశ్య పతకం, భద్రాచలంకు చెందిన ఎస్కె అమీన్ షాట్ పుట్ లో బంగారు పతకం, జావెలిన్ త్రో లో రజిత పతకలు సాధించారు. కె. నవ్య, జావీలిన్ త్రో లో రజిత పతకం,బి. పృథ్విక జావెలిన్ త్రో లో కాంశ్య పతకం, అశ్వారావుపేట కు చెందిన స్. గౌరి డిస్కస్ త్రో లో రజిత పతకం, గోవింద్ కుమార్, షాట్ పుట్ లో కాంశ్య పతకం, ఇల్లెందు కు చెందిన బి. హర్షిని హై జంప్ లో రజిత పథకం గెలుచుకున్నారు.




## ఎన్నికల సంఘ కార్యదర్శిగా జ్ఞానేశ్ కుమార్‌కు అర్హత లేదు



దమ్మపేట, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

ఎన్నికల సంఘం ప్రధాన అధికారిగా జ్ఞానేశ్ కుమార్ కు కొనసాగే హక్కు లేదనివెంటనే రాజీనామా చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్ డిమాండ్ చేశారు. ఆదివారం సిఐటియు దమ్మపేట మండల ముఖ్య కార్యకర్తల సమావేశం రామకృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పిట్టల అర్జున్ మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ముగ్గురు సభ్యులు కమిషన్ లో మెజార్టీ ఇద్దరు కాదన్నవి పరిగణ లోకి తీసుకోకుండా తన ఇష్టాను పద్దతిలో సర్‌లో మార్పులు చేశారని అన్నారు. చట్టంలో మార్పు లేకుండా కొత్త ఓటర్ల నమోదు పత్రంలో విధానాలు మార్చడం అనవసరపు వివరాలు అడగటం వలన సర్ విధానంలో ప్రజలు అనేక రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తొలగించిన ఓటర్లు అప్పీల్ లో ఎక్కువమంది అర్హులుగా తేలినప్పటికీ తొలగింపులు మాత్రం ఇష్టం వచ్చినట్లు జరిగినట్లు అర్థమవుతుందని అన్నారు. క్షేత్రస్థాయిలో బిఎల్వోలు అధికారులు నేరుగా ఎంక్వయిరీ చేసి అర్హులుగా తేల్చిన ఓటర్లని పై స్థాయి డేటా తప్పుబట్టి అనర్హులను తేల్చడం వలన కోట్లాది ఓటర్లు మానసిక వేదన అనుభవించారని అన్నారు. అర్హత ఉన్న ఓట్లు తొలగించి ఇష్టరాజ్యంగా బిజెపి కూటమి కి అనుగుణంగా ఎలక్షన్ కమిషన్ పని చేసిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ మురహరి రఘు, సతీష్, యుగంధర్, ఆదినారాయణ పాల్గొన్నారు

## అంతర్ధ్వని వ్యంజకాల సంపుటి ఆవిష్కరణ



అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

అశ్వారావుపేట కు చెందిన ప్రముఖ సాహితీవేత్త సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు రచించిన వ్యంజకాల సంపుటి అంతర్ధ్వని ఆదివారం ఆవిష్కరించబడింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గుంటూరులో పట్టాభికపీఠం అధ్యక్షులు ఆకాశవాణి న్యూస్ రీడర్ డాక్టర్ తూములూరి రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన జరిగినసభలో నవమల్లెతీగ మాసపత్రిక సంపాదకులు, నవ్యాంధ్ర రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి కలిమిశ్రీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హిందూ కళాశాల తెలుగు శాఖ విశ్రాంత శాఖాగ్రణి డాక్టర్ యల్లాప్రగడ మల్లిఖార్జునరావు విచ్చేసి మాట్లాడుతూ సమాజాన్ని మార్చడంలో శక్తివంతమైన పాత్ర కవిత్వానిదని అన్నారు. సమాజ హితం కోరుతూ వ్రాసిన వ్యంజకాలు సామాజిక చైతన్యాన్ని కలిగిస్తున్నాయని, లఘు ప్రక్రియల్లో వ్యంజకాలు అత్యంత ప్రజాదరణ పొందాయని, స్ఫూర్తివంతమైన కవిత్వాన్ని ప్రభాకరాచార్యులు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌హెచ్ఏ కన్వీనర్ డాక్టర్ సేవా కుమార్, రచయితలు సాహితీ వేత్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక చేయూత .

ములకలపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

మండలంలోని బూర్గుకోయ గుంపు గ్రామానికి చెందిన కీసరి కావ్య (28) అనారోగ్యంతో పది రోజుల క్రితం మృతి చెందారు. విషయం తెలుసుకున్న తాళ్లపాయి గ్రామ పంచాయతీ సర్పంచ్ గడ్డం సుజాత ఆదివారం కావ్య కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, దశదిన కర్మల నిర్వహణ కోసం రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ సందర్భంగా సర్పంచ్ సుజాత మాట్లాడుతూ మృతురాలి కుటుంబానికి అండగా ఉంటామని, అవసరమైన సమయంలో తమ వంతు సహాయం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో విలేకరి గడ్డం ఉదయ్, ఉప సర్పంచ్ కొండ్రు అనూష, వార్డు సభ్యుడు కొండ్రు రవి, గ్రామ పెద్దలు కొండ్రు సుందర్రావు, మడకం చిరుమప్ప, కీసరి రాజ్‌కుమార్, కీసరి లక్ష్మణరావు, సోడె బొజ్జి, వగ్గేలా వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ప్రణాళికలపై గ్రామ సభలు

**కారేపల్లి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

వి బి జి రాంజీ పథకం కింద వికసిత గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను నాలుగు రోజులపాటు రూపొందించి అక్టోబర్ రెండవ తేదీన ఆయా పంచాయతీల్లో గ్రామ సభలు నిర్వహిస్తారని ఎంపీడీవో బానోత్ పద్మ ఆదివారం తెలిపారు సింగరేణి మండలంలోని అన్ని గ్రామపంచాయతీలలో ఈనెల 28వ తేదీ నుండి అక్టోబర్ ఒకటో తేదీ వరకు గ్రామపంచాయతీ అభివృద్ధి ప్రణాళికలను రూపొందించనున్నట్లు తెలిపారు. వి బిజీ రాంజీ పథకం కింద చేపట్టదగిన పనులను ప్రజల భాగస్వామ్యంతో గుర్తించడంతో పాటు, సంబంధిత కన్వర్జెన్స్ శాఖల సమన్వయంతో పనులను గుర్తిస్తారన్నారు వికసిత గ్రామపంచాయతీ ప్రణాళికలో వ్యవసాయ పశుసంవర్ధక ఉద్యానవన పట్టు పరిశ్రమ



నీటిపారుదల అవసరమైన ఇతర సంబంధిత పై శాఖల ద్వారా అమలు చేయగల పనులు చేపడతారన్నారు, గ్రామ అవసరాలు అందుబాటులో ఉన్న వనరులను పరిశీలించి, శాఖల మధ్య సమన్వయంతో గ్రామానికి ఉపయోగకరమైన పనులను గుర్తించి ప్రణాళికలో చేర్చాలి. ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పంచాయతీల సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శులు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్స్, సంబంధిత శాఖల అధికారులు గ్రామ ప్రజల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఈనెల 28. వ తేదీ నుండి అక్టోబర్ ఒకటో తేదీ వరకు గుర్తించిన అన్ని పనుల వివరాలను సిద్ధం చేసి, అక్టోబర్ రెండవ తేదీన నిర్వహించనున్న గ్రామసభలో ప్రవేశపెట్టి, గ్రామసభ ఆమోదం తప్పనిసరిగా పొందాల్సి ఉంటుందన్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు సిబ్బంది ప్రజల విస్తృత భాగస్వామ్యంతో సోషల్ రిసోర్స్ మ్యాపులు తయారు చేసి, కన్వర్జెన్స్ శాఖల సమన్వయంతో విభజీ రామ్ జి కింద చేపట్టదగిన పనులను గుర్తించాలన్నారు. విజిపిపి ప్రణాళికను నిర్ణీత గడువులో పూర్తి చేసి, అక్టోబర్ రెండవ తేదీన నిర్వహించే గ్రామసభలో ఆమోదం పొందే విధంగా అవసరమైన చర్యలు చేపట్టాలని కోరారు.

## బీడు భూములుగా మారిన వరి పొలాలు

**ఆవేదనలో అన్నదాతలు**

**ఆదుకోవాలని సర్కార్ కు ఏకరువు**

**కామేపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :**

పచ్చని పంటతో కళకళలాడాల్సిన వరి పొలాలు కామేపల్లి మండలం లో బీడు భూములుగా మారాయి. ఎల్ నినో ప్రభావం తో సకాలంలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. మండల పరిధిలోని 24 గ్రామ పంచాయతీలలో 14 చెరువులు, 54 కుంటలు కలవు. ఎటువంటి సాగునీటి ప్రాజెక్టులు లేవు. కేవలం వర్షాధారం పైనే ఆధారపడి రైతులు వ్యవసాయం చేస్తారు. అయితే వర్షాలు కురవక సాగునీటి వనరులు నిండక ఈ ఏడాది వరి పైరును 5,500 ఎకరాలలో రైతులు సాగు చేయలేదు. దీంతో ఆ పొలాలు బీడుగా మారి పశువులకు గ్రాసంగా ఉండిపోయాయి. దీంతో అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం తమను అన్ని విధాలుగా ఆదుకోవాలని వరి పైరు సాగు చేయని రైతులు ఆదివారం కోరారు. కాగా రైతులు సాగు చేయని మండలం లోని వరి పొలాలను తెలంగాణ రైతు సంఘం



వైరా డివిజన్ ప్రధాన కార్యదర్శి దుగ్గి కృష్ణ సారధ్యంలో రైతు సంఘం ప్రతినిధి బృందం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రైతుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కామేపల్లి మండలాన్ని ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించాలని, వరి పంట వేయని రైతులకు పరిహారం అందజేసి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

## దశాబ్దాల కల నెరవేర్చిన భట్టి

**కొణిజర్ల సెప్టెంబర్ 27 ప్రభాత వార్త:**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధితోనే దేశ సౌభాగ్యం.. కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, నేటి తెలంగాణ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర అభివృద్ధికి బంగారు బాటలు వేస్తుందని, ఉప ముఖ్యమంత్రి బట్టి సార్.. మాజీ కేంద్ర మంత్రి రేణుకమ్మ ,ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ల అభయ హస్తంఖితో మండల ప్రజలు, రైతులు ఎన్నో దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న కొణిజర్ల ధనబండ బిటీ రోడ్డు నిర్మాణం కల అతి త్వరలో నెరవేరబోతుందని, అందుకు ప్రభుత్వం నుంచి 21 కోట్ల రూపాయలతో నిధులు మంజూరుకు అనుమతులు వచ్చాయని జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి రామారావు, స్థానిక కొనిజర్ల సర్పంచ్ గూదె పుష్పావతి ,హర్ష వ్యక్తం వ్యక్తంచేసినారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సర్పంచ్ తో కలిసి సురంపల్లి మాట్లాడారు. ఈ రోడ్డు నిర్మాణంకోసం ఎన్నో దశాబ్దాలుగా ఎదురు చూస్తున్న , మండల ప్రజలు ,రైతుల కల నెరవేరిందని అన్నారు. ఇట్టి రోడ్డు నిర్మాణం కోసం గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లుగా మోసం చేసిందని , నేటికీ జిల్లా నాయకులు ఎమ్మెల్యేలు అసత్య ఆరోపణలు చేశారని ఆరోపించారు. స్థానిక బీఆర్ఎస్ నాయకులు కూడాకాంగ్రెస్ పార్టీ



కార్యకర్తలను పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేశారని వెల్లడించారు. రోడ్డు నిర్మాణానికి నిధులు సమకూర్చిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు రహదారి మంజూరు కృషి చేసిన స్థానిక శాసన సభ్యులు మాళోత్ రాందాస్ నాయక్ కేంద్ర మాజీ మంత్రి రేణుక చౌదరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కమతం నాగేశ్వరరావు, గూదె ఉపేందర్ ,అచ్చన నాగేశ్వరరావు, గడల శీను, తదితరులు పాల్గొన్నారు.

## వయోజన విద్య అభ్యాసకులకు పరీక్ష

**24 పంచాయతీలలో**

**1025 మంది హాజరు**

**కామేపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :**

మండలం లో వయోజన విద్య అభ్యాసకులకు ఆదివారం పరీక్ష నిర్వహించారు. 24 గ్రామ పంచాయతీలలో 1025 మంది అభ్యాసకులు ఈ పరీక్షకు హాజరైనట్లు ఏపీఎం మాదాసు వెంకట రామారావు తెలిపారు. తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్ ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న న్యూ ఇండియా లిటరసీ ప్రోగ్రాం (ఉల్లాస్ ) లో భాగంగా విద్యాశాఖ హైదరాబాద్ వారి ప్రణాళిక ప్రకారం మహిళా సంఘాల సభ్యులు, వయోజన అభ్యాస



కులకు అక్షరాస్యత బోధన కార్యక్రమం నిర్వహించారు."అందరికీ చదువు – అందరికీ వెలుగు" అనే లక్ష్యంతో వయోజన విద్య అభ్యాసకులకు పరీక్ష నిర్వహించారు. ఉల్లాస్ కార్యక్రమం కింద 17 వారాల పాటు అక్షరాభ్యాసం చేపించి అభ్యాస కులకు పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. చదవడం, రాయడం, గణితం తదితర అంశాలపై అభ్యాసకుల విద్యా సామర్థ్యాన్ని పరీక్ష ద్వారా నిర్ధారించనున్నారు. వయోజనులకు అక్షరాస్య త అందించి, చదవడం, రాయడం, గణితంలో ప్రాథమిక నైపుణ్యాలను పెంపొం దించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యం. పొన్నెకల్లు ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పరీక్షను ఆదర్శ గ్రామ సమాఖ్య అధ్యక్షురాలు కిన్నెర అనిత, సీసీ డి. శోభ, వివోఏ. గింజల సబితారెడ్డి, సమైక్య కార్యదర్శి నూకల వసంత పర్యవేక్షించగా గ్రూప్ లీడర్ లు వడియాల మమత, మల్లెల కల్పన, నూకల ఉమా, పల్లె పంగు, కృష్ణవేణి ఆలేటి రజిత, ఆలేటి ముత్తమ్మ, కిన్నెర మణెమ్మ, కొర్లపాటి జయచింత, దోమకొండ మాధవి, కూరాకుల వీర వెంకటలక్ష్మి, మల్లాది రమణ, బంక సునీత, మునిగంటి వెంకట నరసమ్మ తదితరులు పాల్గొన్నారు.




## పి ఆర్ సి పై ప్రభుత్వ కాలయాపన తగదు

**కామేపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**



ప్రభుత్వం రెండవ పి ఆర్ సి అమలుపై కాలయాపన చేస్తుందని, తక్షణమే పి ఆర్ సి ని అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. ఖమ్మం యుటిఎఫ్ భవన్ లో ఆదివారం నిర్వహించిన ్ల మండల 13వ, మహాసభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పిఆర్సీ ఇవ్వకపోతే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్లు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, అసంతృప్తి తొలగాలంటే పిఆర్సీని వెంటనే ప్రకటించడం మినహా ప్రభుత్వము దగ్గర వేరే దారి లేదని అన్నారు. 39 నెలల కాలంగా ఆలస్యమైన పిఆర్సీ గతంలో ఎప్పుడూ లేదని విమర్శించారు. ఈ మహాసభలో ఎస్ కె రంజాన్, నల్లమోతు శ్రీనివాసరావు, జక్కుల వెంకటేశ్వర్లు, యం. నరసింహారావు, వి శ్రీనివాస రావు, టి. శేషయ్య పాల్గొన్నారు. నూతన మండల కమిటీ అధ్యక్షులుగా జక్కుల వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా గుగులోత్ ధర్మ, ఉపాధ్యక్షులుగా యం. రవి, డి. లీలా వినోద, కోశాధికారిగా యం. మోహనరావు, కార్యదర్శులు యన్. శ్రీనివాసరావు. ఈ. సామ్రాజ్యం, వెంకన్న, యం. రమేష్ ఆడిటర్ రవీందర్ ఎన్నికయ్యారు.

## నివాళులర్పించిన కాంగ్రెస్ నేతలు

**కారేపల్లి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త**



మండల ఎ ర్ రి ది . ల ో ని మాదారంకాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కిలారీ అప్పారావు తల్లి సుశీల దశదిన కా ర్య క్ర మం ల ఆదివారం జరగగా వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ సతీమణి మాలోత్ లలిత కాంగ్రెస్ నేతలు పూలమాలవేసి నివాళులర్పించారు .ఈ కార్యక్రమంలో గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్సింగరేణి మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షుడు భూక్యా రంజిత్ కుమార్ రేకులగూడెం సర్పంచ్ సింగరేణి మండల సర్పంచ్ల సంఘం ఉపాధ్యక్షుడు ఈసం మోతి వీరస్వామి గేట్ కారేపల్లి సర్పంచ్ పూసం ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు

## రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ నిరసన ర్యాలీ

### ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్వర్ రాజీనామా చేయాలి కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బద్రు నాయక్

**కారేపల్లి సెప్టెంబర్ 28 ప్రభాతవార్త**

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో రాజ్యాంగ పరిరక్షణ కోసం సోమవారం, జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద చేపట్టిన నిరసన ర్యాలీ లో కాంగ్రెస్ కార్యకర్తలు భారీగా పాల్గొనాలని జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి సింగరేణి మండల కాంగ్రెస్ నాయకులు ధారావత్ బద్రు నాయక్ అన్నారు. మండల కేంద్రమైన కారేపల్లి లో ఆదివారం మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషనర్ అనుసరిస్తున్న విధానం వల్ల లక్షలాది మంది ఓటర్లు తమ ఓటు హక్కును కోల్పోతున్నారని అన్నారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అంశానికి సంపూర్ణ మద్దతు లభిస్తుంది అన్నారు. కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఉదయం పదిన్నర గంటలకు గంటలకు నిరసన ర్యాలీ చేపట్టినట్టు తెలిపారు చేపట్టనున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజాస్వామ్య పరిరక్షణను కోరుకునే ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ నిరసన ర్యాలీని విజయవంతం చేయవలసిందిగా కోరారు.




# కాంగ్రెస్ పాలనలోనే అభివృద్ధి

## మున్సిపాలిటీలో 3 కోట్ల రూపాయలు విలువైన సిసిరోడ్లు, డ్రైనేజీలు ప్రారంభించిన ఎమ్మెల్యే....

సత్తుపల్లి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

ఇందిరమ్మ పాలనలోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరుగుతుందని, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని, 7, 9, 16, 19, 20, 23, పై ఆరువార్డులలో మూడు కోట్ల రూపాయల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు, డ్రైనేజీలను ఆదివారం ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ప్రారంభించారు. అనంతరం పై వార్డులలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పాలనలో గతంలో ఎన్నడూ జరగని విధంగా మహిళలకు ఉచిత బస్ సర్వీసు, గృహలక్ష్మి కింద ఉచిత విద్యుత్తు, డ్వాక్రా మహిళలకు వడ్డీ లేని రుణాలు, ఇలా ఎన్నో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన పేదలందరికీ అందించడం జరుగుతుందని అన్నారు. జిల్లా మంత్రులైన మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పదం వైపు నడిపిస్తున్నామని, దినిలో భాగంగా ఈరోజు మున్సిపాలిటీలో మూడు కోట్ల



రూపాయల విలువైన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని ఆమె అన్నారు. గత పది ఏళ్లలో బిఆర్ఎస్ పాలలో చేయలేని పనులు రెండున్నర ఏళ్లలో కాంగ్రెస్ పాలనలో చేసి చూపించామని, అన్నారు. పేదవాడి ఇంటి కల సాకారం ఇల్లు నిర్మాణానికి ఉచితంగా ఐదు లక్షల రూపాయలు అందిస్తున్నామని మొదట విడతగా నియోజకవర్గానికి 3500 ఇల్లు మంజూరు చేయించామని, రెండో దశ కూడా త్వరలో పేదవాడికి ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా గుర్తు చేశారు. పార్టీలక తీతంగా సత్తుపల్లి మున్సిపాలిటీ లోని అన్ని వార్డులలో అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. రానున్న గ్రాడ్యుయేట్ ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రజలను కోరారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మీరంతా దీవించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ప్రజలను కోరారు. పైవార్డులలో నూతనంగా నిర్మించిన సిసి రోడ్లు, డ్రైనేజీలను



ప్రారంభించడానికి వెళ్లిన ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ లకు అవార్డు ల మహిళలు పెద్ద ఎత్తున హాజరై పూలమాలలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ దయానంద్ విజయకుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ మహమ్మద్ రెహానా కమల్ పాషా, ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల, పట్టణ, పార్టీ అధ్యక్షులు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, గాది చెన్నారావు, మున్సిపల్ కమిషనర్ కే నరసింహం, ఏ ఈ సురేష్, కౌన్సిలర్స్ ఇరివాడ అపర్ణ నాగభూషణం, తోట సుజలా రాణి, మట్ట దేవజ్యోతి, హాకీం, జగన్నాథం శీను, షరీఫ్, మట్ట ప్రసాదు, బండారు శరత్, పరసా రాము, దేవి స్వీట్స్ శీను, జగన్నాథం శీను, కర్నాటి విజయ్ కుమార్, కో ఆప్షన్ సభ్యులు, ఫయాజ్ అలీ, కాంగ్రెస్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు, మహమ్మద్ కమల్ పాషా, మోరిశెట్టి సాంబశివరావు, తదితర అధికారులు అన అధికారులు హాజరైన వారిలో ఉన్నారు.

# సత్తుపల్లి ఓసి త్రీ ని సింగరేణి కి కేటాయించాలి

## డైరెక్టర్ ( పా) నీ కలిసిన ఏరియా ఉపాధ్యక్షులు...

. సత్తుపల్లి సెప్టెంబర్ 27 ప్రభాతవార్త

సత్తుపల్లి సింగరేణి ఏరియా పరిధిలోని సత్తుపల్లి ఓసి త్రీ బ్లాకు ను సింగరేణి సంస్థకే కేటాయించాలని ఐ ఎన్ టి యుసి ఏరియా ఉపాధ్యక్షులు బి కోటేశ్వరావు, సింగరేణి డైరెక్టర్ ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ కొప్పుల వెంకటేశ్వర్లను కోరారు. ఆదివారం సింగరేణి డైరెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఏరియా ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. సెక్రటరీ జనరల్ మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ జనక్ ప్రసాద్ సూచన మేరకు సెంట్రల్ సీనియర్



వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ ద్వారా ఏరియా ఉపాధ్యక్షులు కోటేశ్వరరావు డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. సత్తుపల్లి ఏరియా కి సంబంధించిన పలు సమస్యలు అభివృద్ధి అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా 2026 ఫిబ్రవరి 1న ప్రత్యేక అనుమతితో ప్లేడే నిర్వహించిన 61 మంది ఈపీ ఆపరేటర్ల ప్లే డే మస్టర్లు వెంటనే నమోదు చేయాలని కోరారు. ఏరియా ఏర్పడిన సందర్భంగా సింగరేణి కార్మికులు వారి కుటుంబాల సౌకర్యార్థం గ్రౌండ్, స్విమ్మింగ్‌పూల్, పార్కు, ఓపెన్ జిమ్, ఏరియా ఆస్పటల్ తదితర సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డైరెక్టర్ ను కోటేశ్వరావు కోరారు. సానుకూలంగా స్పందించిన డైరెక్టర్ కొప్పుల వెంకటేశ్వర్లు వీలైనంత త్వరగా అవసరమైన చర్యలు తీసుకొని సౌకర్యాలు ఏర్పాటుకు చేస్తానని హామీ ఇచ్చినట్లు కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పీతాంబరం, ఇక్బాల్, కార్తీక్, తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు వాగులో ఈతకు వెళ్లి యువకుడి దుర్మరణం

రుద్రంపూర్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

సరదాగా ఈత కొట్టేందుకు మున్నేరు వాగులో దిగిన ఓ యువకుడిని నీటి ప్రవాహం మింగేసింది. నీటి లోతును అంచనా వేయలేక ప్రమాదవశాత్తు మునిగిపోయి ప్రాణాలు కోల్పోయిన ఘటన ఆదివారం దోర్నకల్ శివారులో చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రుద్రంపూర్‌కు చెందిన గద్దం మధు (23) తన స్నేహితులతో కలిసి కారేపల్లి మండలం కమలాపురంలోని బంధువుల ఇంటికి వెళ్లాడు. అక్కడి నుంచి స్నేహితులతో కలిసి దోర్నకల్



శివారులోని మున్నేరు బ్రిడ్జి సమీపానికి చేరుకున్నారు. ఈ క్రమంలో మున్నేరు వాగులో ఈత కొట్టేందుకు దిగిన మధు ఒక్కసారిగా లోతైన నీటిలోకి జారిపోయాడు. స్నేహితులు అతడిని రక్షించేందుకు ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోయింది. నీటిలో మునిగిపోయిన మధు మృతదేహాన్ని వెలికితీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. గర్భిణి భార్యను ఒంటరిచేసి.. మధు మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. మృతుడి భార్య ప్రస్తుతం గర్భవతి కావడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి. యువకుడి అకాల మరణంతో రుద్రంపూర్ ప్రాంతంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దోర్నకల్ సీఐ చంద్రమౌళి తెలిపారు.

## చిన్నారి ని ఆశీర్వదించిన డా. మట్టా దయానంద్

కల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవా ర్త



కల్లూరు పట్టణానికి చెందిన వేము సాగర్ – జ్యోతి దంపతుల కుమారుడు చి. హార్దిక్ కరుణ్ అన్నప్రాసన కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ చిన్నారి హార్దిక్ కరుణ్‌ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోట్రు అర్జున్ రావు, కల్లూరు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## రిటైర్డ్ టీచర్ జాన్ మృతి పట్ల సంతాపం

కల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవా ర్త



చంద్రుపట్ల గ్రామ రిటైర్డ్ టీచర్ బర్రె జాన్ పుల్లయ్య మృతికి పట్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం తెలిపారు. వారి కుటుంబానికి చంద్రుపట్ల గ్రామ కాంగ్రెస్ పార్టీ తరపున ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరుస్తున్నట్లు తెలిపారు. అర్ట్స్ టీచర్ గా కళాకారులను విద్యార్థులను తీర్చిదిద్దినటువంటి మీ సేవలను ఎప్పటికీ మర్చిపోమని, ఆత్మీయమైన మీ పలకరింపులు ఎప్పటికీ చంద్రుపట్ల ప్రజల హృదయాల్లో నిలిచిపోతుందని తెలియపరుస్తూ శ్రద్ధాంజలి ఘటించారు.

## కోతులను పాఠశాల, నివాస ప్రాంతాలకు దూరంగా తరలించాలి

కల్లూరు, సెప్టెంబర్ 27, ప్రభాతవా ర్త

కల్లూరు, వెంకటాపురం గ్రామాలకు చెందిన రైతులు తమ పంట పొలాలను రక్షించుకోవడానికి కోతులను తరిమివేస్తున్నారు. పాఠశాలకు సమీపంలోనే చెరువు ఉండటంతో, రైతులు కోతులను చెరువు వైపు తరిమివేయడం వల్ల గత వారం రోజులుగా పెద్ద సంఖ్యలో కోతుల గుంపులు ఎంపీ యుపీఎస్ తాళ్లూరు వెంకటాపురం పాఠశాల ప్రాంగణంలోకి చేరుతున్నాయని హెడ్‌మాస్టర్ తెలిపారు. పాఠశాల విద్యార్థుల రాకపోకలు, మధ్యాహ్న భోజన కార్యక్రమం, విద్యాభ్యాసం తీవ్రంగా ప్రభావితమవుతున్నాయన్నారు. విద్యార్థులకు సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణాన్ని కల్పిస్తూ సాధారణ పాఠశాల కార్యకలాపాలను నిర్వహించడం మాకు చాలా కష్టంగా మారిందన్నారు. గ్రామ పాలన/పంచాయతీ ఆధ్వర్యంలో కోతులను సురక్షితంగా పట్టుకుని, పాఠశాల, నివాస ప్రాంతాలకు దూరంగా తరలించాలని పనిచేసే అధికారిక ఏజెన్సీ లేదా సంబంధిత సిబ్బందికి విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భద్రత మరియు పాఠశాలలో ప్రశాంతమైన విద్యా వాతావరణం కోసం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## స్టేట్ మున్నూరుకాపు అధ్యక్షుడికి ఘన సన్మానం

పాల్వంచ టౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

స్టేట్ మున్నూరుకాపు అధ్యక్షుడు పుట్టాం పురుషోత్తం రావును



మున్నూరుకాపు నాయకులు ఘనంగా సన్మానించారు. పాల్వంచ మున్సిపాలిటీకి చెందిన డాక్టర్ ఎడవల్లి కృష్ణ నివాసంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. పుట్టాం పురుషోత్తం రావును డాక్టర్ ఎడవల్లి కృష్ణ మర్యాదపూర్వకంగా ఆహ్వానించి శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు. మున్నూరుకాపు నాయకులు ఆయనను సన్మానించి అభినందనలు తెలిపారు. మున్నూరుకాపు సమాజ అభివృద్ధి, ఐక్యత, సంక్షేమం కోసం మరింతగా కృషి చేయాలని నాయకులు ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు మున్నూరుకాపు నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసాలు



**పెనుబల్లి, సెప్టెంబర్ 27, ప్రభాతవా ర్త**

మండల పరిధిలోని లంకపల్లి పంచాయతీ నందు ఆదివారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఈసీసీఈ డే నిర్వహించారు. ఈ సందర్బంగా తల్లులకు అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించే ప్రీస్కూల్ కార్యక్రమాల గురించి తెలియజేసి పిల్లలతో తయారు చేసే మెటీరియల్ ప్రదర్శించారు. అనంతరం లంకపల్లి గ్రామ సర్పంచ్ మాచినేని రాజా చంద్రశేఖర్ , ఉప సర్పంచ్ వెంకట రెడ్డి, వార్డ్ మెంబర్ మోహన్ రావు ఆధ్వర్యంలో గర్భిణీలకు శ్రీమంతాలు, పిల్లలకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీడీపీఓ మెహరున్నీసా,సూపర్వైజర్ అనురాధ పోషకాహారం ప్రదర్శన గురించి, పోషకాహారం ఆవశ్యకత గురించి తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమమంలో గ్రామ పెద్దలు, కేంద్ర పరిధిలోని తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## ప్రజావాణికి అధికారులంతా హాజరు కావాలి

**కామేపల్లి, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త :**

కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సీఎం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి ధరావత్ సోంలాల్ ఆదివారం తెలిపారు.అన్ని శాఖల మండల స్థాయి అధికారులు సకాలంలో ఈ ప్రజావాణి కార్యక్రమానికి హాజరు కావాలని ఆయన కోరారు.హాజరు కాని వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు

## ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**అశ్వారావుపేట రూరల్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:**



కుటుంబ కలహాల నేపథ్యంలో ఉరివేసుకొని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని మోడల్కాలనీకి చెందిన తగరం వెంకటేశ్వరరావు గత కొద్దిరోజులుగా మద్యానికి బానిసై కుటుంబ బాధ్యతలు పట్టించుకోకుండా ఉండటంతో భార్య పుట్టింటికి వెళ్ళిపోయింది. ఆదివారం ఉదయం సమయంలో మృతుడితో పాటు అతడి భార్య అయిన స్వర్ణలత ఇద్దరు కలిసి మందలపల్లి హాస్టల్లో చదువుతున్న ఇద్దరి పిల్లల వద్దకి వెళ్లి చూసి తిరిగి వచ్చే క్రమంలో మృతుడు మళ్ళీ అతని భార్యతో గొడవపడగా ఆమె తన పుట్టింటికివెళ్ళిపోయింది. దీంతో క్షణికావేశంలో మనస్థాపం చెంది తన ఇంట్లో కి వెళ్లి గడి పెట్టుకొని సీలింగ్ ఫ్యాన్ కు చున్నీతో ఉరి వేసుకునీ ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి సిద్ధియ్య ఫిర్యాదు మేరకు పోలీస్‌లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఓట్ల చోరీకి నిరసనగా నేడు కలెక్టరేట్ ఎదుట కాంగ్రెస్ మహా ధర్నా

**ఖమ్మం సెప్టెంబర్ 27, ప్రభాత వార్త:**

ఓట్ల చోరీ వ్యవహారంలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తీసుకున్న వ్యవస్థ వ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ, ఆయన వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నేడు 28 న (సోమవారం) ఉదయం 10.00 గంటలకు ఖమ్మం కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ధర్నా నిర్వహించనున్నట్లు జిల్లా, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుల్లు నూతి సత్యనారాయణ గౌడ్, నాగండ్ల దీపక్ చౌదరి లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏఐసీసీ ఆదేశానుసారం, దేశవ్యాప్త కార్యక్రమంలో భాగంగా లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పిలుపు మేరకు ఈ ధర్నా చేపడుతున్నట్లు పేర్కొన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ, అర్బన్ జిల్లా కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు,ప్రజాస్వామిక వాదులు,కార్యకర్తలు, అభిమానులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని కోరారు.

## ఘనంగా ముత్యాలమ్మ వేడుకలు..

**కూసుమంచి,సెప్టెంబర్ 27 (ప్రభాతవార్త ) :**



కూసుమంచి మండల కేంద్రంలో ముత్యాలమ్మ తల్లి వేడుకలు అర్వపల్లి గౌడ బిడ్డల ఆధ్వర్యంలో ఆదివారం ఆదివారం ఘనంగా నిర్వహించారు. మహిళలు,యువతులు బోనాన్ని ఎత్తుకుని,యువకుల డీజే కోలాహలం,నృత్యాల నడుమ ముత్యాలమ్మ ఆలయానికి ఊరేగింపుగా తరలివెళ్లారు.ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బోనం చెల్లించారు. అమ్మవారి కృపతో వర్షాలు సమృద్ధిగా కురిసి,పాడి పంటలతో రైతుల ఇంట సంతోషం వెల్లివిరియాలని,ప్రజలందరూ అష్టైశ్వర్యాలు,ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్దగౌడ్ అర్వపల్లి రామకృష్ణ, అర్వపల్లి వీరస్వామి గౌడ్, అర్వపల్లి నాగేంద్రప్రసాద్ గౌడ్, అర్వపల్లి రమేష్ గౌడ్, అర్వపల్లి ఉపేందర్ గౌడ్, అర్వపల్లి వెంకటేశ్వర్లుగౌడ్,వెంకన్న గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ..





**. .ఖమ్మం కలెక్టరేట్ సెప్టెంబర్ 27: (ప్రభాతవార్త)**

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అవిరళ కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా అన్నారు. ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి కార్యక్రమాన్ని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ, ఖమ్మం ఆధ్వర్యంలో లకారం ట్యాంక్ బండ్ వద్ద ఘనంగా నిర్వహించగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా పాల్గొని కొండా లక్ష్మణ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా పాల్గొని కొండా లక్ష్మణ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా మాట్లాడుతూ ప్రత్యేక తెలగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం చేశారని, సాధించిన తెలంగాణ రాష్ట్రాన్ని కష్టపడి అభివృద్ధి చేసుకొని వారి ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. మాటలకు మాత్రమే పరిమితం కాకుండా, తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు మంత్రి పదవిని సైతం 1969 ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, అటువంటి మహనీయుల త్యాగాల ఫలితాలు నేటి తరానికి బంగారు బాటలు వేశాయన్నారు.

కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక అభ్యున్నతి కొరకు కృషి చేసిన మహనీయుడని, ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని న్యాయవాదిగా పేదలకు ఉచిత న్యాయ సేవలు అందించారని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోష కరమని అన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితంలో సమాజ శ్రేయస్సు కోసం అనేక త్యాగాలు చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకొని ముందుకు సాగాలని, ఆయన కీర్తిని, చేసిన పనులను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు. అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి, బిసి సంఘ నాయకులు చిలకమర్రి శ్రీనివాస బాబు, జల్ల లక్ష్మీనారాయణ, పెండెం జనార్ధన్, కమర్థపు గోపాలరావు, బండారు శ్రీను , మల్కా సురేష్, పిల్లలమర్రి కొండలరావు, పులిపాటి సంపత్ కుమార్ , చందా వీరభద్రం, పెందోట సోమేశ్వర చారి, జొల్ల వెంకటేశ్వర్లు, లింగన బోయిన పుల్లారావు, బాసటి హనుమంతరావు కూరపాటి సతీష్, మసనం సీతా రాములు, వల్లపు సోమరాజు, కోమటి లింగమూర్తి, వెనుకబడిన తరగతుల అభివృద్ధి కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.ఆదివారం జిల్లా కలెక్టరేట్ సమావేశం మందిర లో కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి మరియు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు




## మాదిగల హక్కుల సాధనే లక్ష్యం

**రూరల్‌లో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల కమిటీల ఎన్నిక**

**ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడిగా వీరబాబు. ఎంఎస్పీ అధ్యక్షుడిగా బొందయ్య**

**ప్రభాత వార్త ఖమ్మం రూరల్:**



మాదిగల హక్కుల సాధనతో పాటు సామాజిక న్యాయం కోసం క్షేత్రస్థాయిలో ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు పిలుపునిచ్చారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆదివారం ఖమ్మం రూరల్ మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ మండల నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఎమ్మార్పీఎస్ ఖమ్మం జిల్లా ఇన్‌ఛార్జి కందికట్ల విజయ్, ఎంఎస్పీ ఖమ్మం జిల్లా మాజీ అధ్యక్షుడు తురుగంటి అంజయ్య మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మండల కమిటీల ఎంపిక చేపట్టారు. ..ఎమ్మార్పీఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షుడిగా మహంకాళి వీరబాబు మాదిగ, ....ఎంఎస్పీ మండల అధ్యక్షుడిగా సిరిపురం బొందయ్య మాదిగ.. ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు మండల కమిటీల్లో పలువురికి బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా జిల్లా నాయకులు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచే సంఘటిత శక్తిని నిర్మించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మాదిగలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. సామాజిక న్యాయం, హక్కుల పరిరక్షణకు ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని, ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నిర్మాణాన్ని పటిష్ఠం చేయాలని కోరారు.నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షులు మహంకాళి వీరబాబు మాదిగ, సిరిపురం బొందయ్య మాదిగ మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని తెలిపారు. మండలంలోని మాదిగలను ఐక్యం చేస్తూ వారి సమస్యలను నాయకత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఉద్యమ కార్యక్రమాలను గ్రామస్థాయికి తీసుకెళ్లి సంఘాలను మరింత బలోపేతం చేస్తామని పేర్కొన్నారు.నూతన అధ్యక్షులను జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు అభినందించారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్ హెచ్ జి సభ్యురాండ్లకి నిరక్షరాస్యత నిర్మూలనే ఉల్లాస్ ధ్యేయం

**ప్రభాత వార్త తిరుమలాయపాలెం**

తిరుమలాయపాలెం మండలంలో మహిళా సంఘాలలోని నిరక్షరాస్యతతో ఉన్న సంఘ సభ్యురాండ్లకి ప్రతి ఒక్క సభ్యురాలు అక్షరాలు నేర్చుకోవాలనే ఉద్దేశంతో ఉల్లాస్ కార్యక్రమం ద్వారా మండలంలోని ప్రతి గ్రామంలో ఉన్న స్వయం సహాయక సంఘాలలోని సభ్యురాండ్ల అందరికీ ఉల్లాస్ కార్యక్రమం ద్వారా అక్షరాలు నేర్పించడం జరిగింది ఆ కార్యక్రమంలో



భాగంగా సభ్యురాండ్లు ఎంతవరకు నేర్చుకున్నారనే విషయంపై ఆదివారం మండలంలో ఉల్లాస్ ఎక్సమ్ ఏర్పాటు చేయడం జరిగినది. మండలంలో 40 గ్రామ పంచాయతీలకు గాను 1431 మంది మహిళలలకు గాను 1367 మంది ఎగ్జామ్స్ రాయడం జరిగింది . ఈ ఎగ్జామ్ ను విజిట్ చేయడానికి స్టేట్ ఉల్లాస్ డైరెక్టర్ బి బి ఎన్ లక్ష్మీజీ రావు , డిస్ట్రిక్ట్ అడల్ట్ ఎడ్యుకేషన్ డిడి,సి హెచ్.రాజేంద్రప్రసాద్ , ఉల్లాస్ జేఏ డిడి ఏ . శ్రీనివాస్ పరీక్ష రాసే విధానాన్ని చూడడం జరిగింది , అనంతరం ఉల్లాస్ స్టేట్ డైరెక్టర్ బి బి ఎన్ లక్ష్మీజీ రావు మాట్లాడుతూ ప్రతి మహిళ చదువుకొని చైతన్య వంతురాలు కావాలని చెప్పడం జరిగినది. ఈ పరీక్ష కేంద్రనికి మహిళా సంఘ సభ్యులు, ఎపియం ఐ. సత్యనారాయణ రాజు,సీసీ ప్రభాకర్, వి ఓ ఏ లు కరుణ,కళ్యాణి, నాగమణి లు హాజరు కావడం జరిగినది.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

**రూ..7.90 కోట్లతో పర్యాటక వసతుల పనులకు శంకుస్థాపనలు**

**మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు**

**ప్రజా ప్రతినిధులు అభివృద్ధి పనులను పర్యవేక్షించాలి**

**సుడిగాలి పర్యటన చేసిన డిప్యూటీ సీఎం..**



చింతకాని, ప్రభాతవార్త సెప్టెంబర్ 27

గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని... పర్యాటక వసతుల అభివృద్ధితో గ్రామీణ ప్రాంతాలకు కొత్త శోభ తీసుకురావడంతో పాటు స్థానికంగా ఉపాధి, ఆర్థిక అవకాశాలు పెరిగేలా ప్రభుత్వం చర్యలు చేపడుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు మండలంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్‌లతో కలిసి డిప్యూటీ సీఎం పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.. మండల కేంద్రంలోని నల్ల చెరువు వద్ద రూ.7 కోట్ల 90 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పర్యాటక వసతుల కల్పన పనులకు, పందిళ్లపల్లి నుండి అనంతసాగర్ మీదుగా చింతకాని జడ్పీ రోడ్డు వరకు రూ. 4 కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు, జగన్నాథపురంలో ఖమ్మం–బోనకల్ ఆర్అండ్‌బీ రోడ్డు నుండి న్యూ మార్కెట్ మీదుగా మత్కేపల్లి– పందిళ్లపల్లి వరకు రూ. 4 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్న పంచాయతీరాజ్ బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, నరసింహాపురం ఎస్సీ కాలనీలో రూ.18 లక్షలతో చేపట్టనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు, నాగులవంచ గ్రామంలో నాగులవంచ నుండి రైల్వే కాలనీ ఆర్ అండ్ బీ రోడ్డు అండర్‌పాస్ వరకు రూ. 5 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న బీటీ రోడ్డు నిర్మాణ పనులకు డిప్యూటి సీఎం శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పర్యాటక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పర్యాటక ప్రాంతాల్లో మౌళిక వసతులను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంతో పాటు స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు గ్రామల్లో మౌళిక సదుపాయాల కల్పనలో భాగంగా గత 34 నెలలుగా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామనితెలిపారు. గ్రామాల్లో చేపడుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో పూర్తయ్యేలా ప్రజా ప్రతినిధులు పర్యవేక్షణ చేయాలని సూచించారు ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలు చేస్తోందని, ప్రస్తుతం మార్కెట్‌లో కిలో రూ.60 పైగా విలువైన సన్న బియ్యాన్ని రాష్ట్రంలోని కోటి 6 లక్షల కుటుంబాలకు ప్రతి వ్యక్తికి 6 కిలోల చొప్పున ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. దేశంలో ఎక్కడా రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. గతంలో ఇండ్ల పేరుతో ప్రజలను మోసం చేశారని, ప్రస్తుతం ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తూ లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ. 5 లక్షలు జమ చేస్తున్నామని తెలిపారు మొదటి విడతలోనే నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేశామని, రెండవ విడతలో మరో రెండున్నర లక్షల ఇండ్ల మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని తెలిపారు. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వడ్డీ లేని రుణాలను ప్రవేశపెట్టామని పేర్కొన్నారు.

ప్రతి సంవత్సరం మహిళలకు రూ.20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీకి బస్సులు, సౌర విద్యుత్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, పీఆర్ ఎస్ఇ వెంకట్ రెడ్డి, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్ రావు, సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు, ఆయా గ్రామాల సర్పంచులు,ప్రజా ప్రతినిదులు స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## భక్తి బాటలో సేవా స్ఫూర్తి

**మధురబస్తీలో ఘనంగా మహా అన్నదానం**

**ఆకలి తీర్చడం కంటే గొప్ప సేవ మరొకటి లేదు: డాక్టర్ యామిని కుమారి**

కొత్తగూడెం టౌన్, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:



గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మధురబస్తీలో భక్తి, సేవా స్ఫూర్తి వెల్లివిరిసింది. రాజేందర్ మెమోరియల్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముందుగా లక్ష్మీ గణపతి మందిరంలో విగ్రహదాతలు దుగ్గి శివప్రసాద్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం డాక్టర్ సిరిశెట్టి యామిని కుమారి అన్నదానాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆకలి తీర్చడం కంటే గొప్ప సేవ మరొకటి లేదన్నారు. గత 30 ఏళ్లుగా మధురబస్తీలో గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తూ, నిమజ్జనం అనంతరం అన్నదానం కొనసాగించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యామిని హాస్పిటల్ ఆర్థోపెడిక్ వైద్యులు నరసింహ సంజీవ్ రావు, జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్, యెర్రా లింగేష్, ఎడారి లక్ష్మణ్, కనగాల లక్కీ, జంగం జస్వంత్, ధనుంజయ్, సిద్దు పాల్గొన్నారు.

# సాక్షం నిధుల ఖర్చుపై 'సందేహాల' నీడ

**అంగన్వాడీల అభివృద్ధి పేరుతో రూ.1.96 కోట్లకు లెక్కలెక్క?**

**రూ.22.75 లక్షల పెయింటింగ్ పనులకు టెండర్ ఏది?**

**ఎంపిక నుంచి బిల్లుల వరకు.. పారదర్శకతపై ప్రశ్నలు**

**పారదర్శకంగానే టెండర్ పిలిచాం : స్వర్ణలత**

కొత్తగూడెం, సెప్టెంబర్ 27 ప్రభాతవార్త:

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు మెరుగైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం విడుదల చేసిన సాక్షం నిధుల వినియోగం ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. జిల్లాలో 2022–23లో ఎంపికైన 350 అంగన్వాడీ కేంద్రాలకు కేటాయించిన నిధుల్లో కొంత మొత్తం వినియోగించిన తీరుపై అంగన్వాడీ సిబ్బంది, సంబంధిత వర్గాల్లో అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా స్టీల్ వాటర్ ఫిల్టర్ల కొనుగోళ్లు, పెయింటింగ్ పనుల కేటాయింపు, పనుల నాణ్యత, చెల్లింపుల ప్రక్రియపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

సాక్షం పథకం కింద జిల్లాలోని 350 కేంద్రాలకు వివిధ మౌలిక వసతుల కోసం సుమారు రూ.1.96 కోట్ల నిధులు కేటాయించినట్లు సమాచారం. ఒక్కో కేంద్రానికి ఆర్వో ప్లాంట్ కోసం రూ.10 వేలు, రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్‌కు రూ.16 వేలు, పోషణ్ వాటికకు రూ.10 వేలు, ఇతర మౌలిక వసతులకు రూ.20 వేల చొప్పున నిధులు కేటాయించారు. ఎల్ఈడీ టీవీలను రాష్ట్ర స్థాయిలోనే కొనుగోలు చేసి పంపినప్పటికీ.. మిగిలిన సామగ్రి కొనుగోళ్లలో జిల్లా స్థాయిలో కోటేషన్లు తీసుకున్నట్లు తెలుస్తోంది.

### ఆర్వో ప్లాంట్ల స్థానంలో ఫిల్టర్లు




పిల్లలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు ఆర్వో ప్లాంట్లను ఏర్పాటు చేయాల్సి ఉండగా.. కొన్ని కేంద్రాల్లో అవసరమైన నీటి సౌకర్యం, వాటర్ ట్యాంకులు లేకపోవడంతో స్టీల్ వాటర్ ఫిల్టర్లను కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అయితే ఈ కొనుగోళ్ల ధరలు, ఎంపిక చేసిన సరఫరాదారులు, కోటేషన్ల వివరాలపై స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కో ఫిల్టర్‌పై కమీషన్ల బేరాలు జరిగాయంటూ ఆరోపణలు వినిపిస్తున్నప్పటికీ.. వాటికి సంబంధించిన పూర్తి ఆధారాలు, కొనుగోలు రికార్డులను అధికారులు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

### రూ.22.75 లక్షల పనులకు 'నామినేషన్' ఎందుకు?

ఇక ఆర్వో ప్లాంట్లకు బదులుగా ఫిల్టర్లు ఏర్పాటు చేసిన తర్వాత మిగిలిన నిధుల్లో సుమారు రూ.22.75 లక్షలతో 70 అంగన్వాడీ కేంద్రాల్లో పెయింటింగ్ పనులు చేపట్టినట్లు తెలుస్తోంది. పిల్లలను ఆకర్షించేలా గోడలపై చిత్రాలు వేయడంతో పాటు కేంద్రాలకు రంగులు వేయాలని నిర్ణయించారు. అయితే ఇంత పెద్ద మొత్తంలో పనులను టెండర్ ప్రక్రియ ద్వారా కాకుండా నామినేషన్ పద్ధతిలో కేటాయించడంపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి. మూడు, నాలుగు కోటేషన్లు తీసుకున్నప్పటికీ వాటి ఎంపిక ప్రక్రియ ఎలా సాగింది? ఏ సంస్థ లేదా వ్యక్తికి పనులు అప్పగించారు? అంచనా వ్యయం ఎం? వాస్తవంగా ఎంత చెల్లించారు? అనే వివరాలు వెలుగులోకి రావాల్సి ఉంది.

### గోడలకు రంగులేనా.. బిల్లులకు పూర్తి మొత్తమా?

పెయింటింగ్ పనుల విషయంలోనూ అసంతృప్తి వ్యక్తమవుతోంది. కొన్ని కేంద్రాల్లో భవనం మొత్తానికి పెయింటింగ్ చేయకుండా లోపలి గదులు, వరండా, ప్రవేశ ద్వారం వరకు మాత్రమే పనులు పరిమితమయ్యాయని అంగన్వాడీ సిబ్బంది చెబుతున్నట్లు సమాచారం. కొన్ని చోట్ల పనులు అసంపూర్తిగా ఉండగా.. మరికొన్ని చోట్ల నాణ్యతపై అభ్యంతరాలు ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. పని ఎంత జరిగింది? బిల్లు ఎంత చెల్లించారు? అంచనా ప్రకారం పనులు జరిగాయా? లేక రికార్డుల్లోనే పూర్తయ్యాయా? అనే ప్రశ్నలకు సమాధానాలు రావాల్సి ఉంది.

### ఖాళీ ప్రొఫార్మాలపై సంతకాలెందుకు?

మరోవైపు పెయింటింగ్ పనులకు సంబంధించి కొందరు అంగన్వాడీ టీచర్లతో వివరాలు నమోదు చేయని ప్రొఫార్మాలపై సంతకాలు తీసుకున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పనుల విలువ, చేసిన పనుల వివరాలు నమోదు చేయకుండానే సంతకాలు తీసుకున్నట్లు కొందరు టీచర్లు పేర్కొంటున్నట్లు సమాచారం. అయితే ఈ ఆరోపణలపై అధికారిక రికార్డులు పరిశీలించి వాస్తవాలను నిర్ధారించాల్సి ఉంది.

### సీడీపీఓలకు కూడా సమాచారం లేదా?

పనుల ఎంపిక, ప్రారంభం విషయంలోనూ పలు ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఆయా అంగన్వాడీ కేంద్రాలను పర్యవేక్షించే సీడీపీఓలు, సూపర్‌వైజర్లకు ముందస్తు సమాచారం లేకుండానే పెయింటింగ్ పనులు ప్రారంభమయ్యాయని కొందరు ఆరోపిస్తున్నారు. పెయింటర్లు కేంద్రాలకు వచ్చిన తర్వాతే తమకు విషయం తెలిసిందని పలువురు చెబుతున్నట్లు సమాచారం.

అంగన్వాడీ కేంద్రాల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు ప్రజాధనం కావడంతో.. ప్రతి రూపాయికి లెక్క ఉండాలి. ప్రతి పనికి నాణ్యత ఉండాలి. ప్రతి కేటాయింపులో పారదర్శకత ఉండాలి. ప్రస్తుతం వెలువడుతున్న ఆరోపణలకు చెక్ పెట్టాలంటే సాక్షం నిధులపై సమగ్రంగా రికార్డుల పరిశీలన, కొనుగోళ్ల వివరాలు, కోటేషన్లు, పనుల అంచనాలు, బిల్లులు, చెల్లింపుల వివరాలను బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

### పారదర్శకంగానే టెండర్ పిలిచాం : స్వర్ణలత

మహిళలు, శిశు అభివృద్ధి, షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ పరిధిలో చేపట్టనున్న పెయింటింగ్, మౌలిక వసతుల పనులకు రూ.22.75 లక్షల అంచనా వ్యయంతో నిబంధనల ప్రకారమే టెండర్ పిలిచామని జిల్లా సంక్షేమ అధికారి స్వర్ణలత తెలిపారు. టెండర్ నోటిఫికేషన్‌ను నోటీసు బోర్డులో ప్రదర్శించి, ఆసక్తి ఉన్న కాంట్రాక్టర్ల నుంచి టెండర్లు ఆహ్వానించామని పేర్కొన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో టెండర్ ప్రక్రియను నిర్వహించి, టెండర్లను ఓపెన్ చేశామని తెలిపారు. మొత్తం ప్రక్రియ పారదర్శకంగానే నిర్వహించామని స్పష్టం చేశారు.